


బిట్టూపై కర్ణాటకలో
ఎఫ్ఐఆర్
రాహుల్‌ను టెర్రరిస్టుగా అభివర్ణించిన బిట్టూ 7
కేంద్రమంత్రి వ్యాఖ్యలపై బెంగళూరులో కేసు నమోదు

# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
20-09-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 269
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam


## రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ
# సురక్షిత నీరు



సమీప జలాశయాల ద్వారా మంచినీటి సరఫరా

గత ప్రభుత్వ హయాంలో నొక్కేశారు

కాగితాలపై మాత్రమే కుళాయిలు

ఐదేళ్లు పక్కాగా భారీ అవినీతి 'మిషన్'

రూ.వెయ్యి కోట్ల కేంద్రం 'ఉపాధి' పనులూ జల జీవన్ మిషన్ ఖాతాలోనే..

సమగ్ర విచారణకు సీఎం ఆదేశాలు

మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి అమర్చాలని నిర్దేశం

గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్‌లపై సీఎం సమీక్ష

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి.. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని సీఎం చంద్రబాబు తెలి పారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, – మిగతా 2లో...



## పాకిస్తాన్, కాంగ్రెస్‌ది ఒకే పాట



కాంగ్రెస్, పాక్ విధానాలు ఒక్కటే

దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ అండ

వారితో ఎప్పుడూ చేతులు కలుపుతూనే ఉంది: అమిత్ షా

దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారు

ఘాటుగా స్పందించిన హోంమంత్రి అమిత్ షా

వివరాలు 7లో

## రేపు ఢిల్లీ సీఎంగా అతిషి ప్రమాణం

అతిషి ఢిల్లీ మంత్రివర్గంలో ముఖేశ్ అహ్లావత్, నలుగురు మంత్రులు

వివరాలు వెల్లడించిన ఆప్ పార్టీ వర్గాలు

7



## కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఎన్నికలు

కుట్రలు చేసే ప్రతీ శక్తినీ ఓడించి తీరతాం

పాక్ అజెండాను కశ్మీర్‌లో అమలు కానివ్వం

కాశ్మీర్‌ను దోచుకున్న ఆ మూడు కుటుంబాలు

వారు యువతకు రాళ్లు ఇస్తే...

మేం పెన్నులు పుస్తకాలు ఇచ్చాం

కాంగ్రెస్‌ది నక్సల్ మైండ్‌సెట్

కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

**శ్రీనగర్, సెప్టెంబర్ 19 :** జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతీ శక్తినీ ఓడించి తీరతాం. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు. ఈ కేంద్ర పాలిత ప్రాంతం అభివృద్ధికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యకు దూరమైన మన యువత చేతిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలు రాళ్లు మిగతా 7లో...

## వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం

వాగులు, వంకల నుంచి సమీప గ్రామాల ప్రజలు తీసుకెళ్లొచ్చు

వారిని అధికారులు ఇబ్బంది పెట్టకూడదు

ఇదే సమయంలో అక్రమ రవాణాకు చెక్

విజిలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలి

ఇసుక పోర్టల్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

2



## బాధ్యులపై కఠిన చర్యలు



గత ప్రభుత్వంలో తిరుమల అపవిత్రం

భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు

జంతు సంబంధిత పదార్థాలు

ఏవి వాడారో నివేదికలు చెబుతున్నాయి

ప్రక్షాళన ప్రారంభించాం: సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..



## రహదారులకు ఆమోదం

కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఏపీలో ఎన్‌హెచ్‌ఓ కింద రూ.6585 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 348 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం జరుగుతోందని, 31 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా స్థాయి పెంచాలని కేంద్రాన్ని కోరామన్నారు. గడచిన ఐదేళ్లుగా రహదారుల్లో గుంతలు పూడ్చకుండా వదిలివేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో ఆ కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు కూడా రాలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ భారం తమ – మిగతా 2లో...

## న్యాయం చేయండి

నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించండి

విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసు ఎత్తేయండి

హోం మంత్రి అనితకు నటి జెత్వానీ వినతి



**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ తనపై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని ముంబై నటి కాదంబరి జెత్వానీ హోం మంత్రి అనితను కోరారు. తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని విన్నవించారు. గురువారం అమరావతి సచివాలయంలో హోం మంత్రితో ఆమె భేటీ అయ్యారు. గతంలో తనను అక్రమ కేసులో అరెస్టు చేసి మానసిక వేధింపులకు గురి చేసినందుకు తనకు ప్రభుత్వం పరిహారం ఇప్పించాలని కోరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన తల్లిదండ్రులు, న్యాయవాదితో హోం మంత్రిని కలిసి తనకు న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు. కాగా, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాస రావు మాట్లాడుతూ... జెత్వానీ ఐ ఫోన్లను రెండు సార్లు అనధికారికంగా ఓపెన్ చేయాలని – మిగతా 2లో...

## వైసీపీకి బాలినేని, ఉదయభాను గుడ్‌బై

జగన్‌కు షాకిచ్చిన సన్నిహితులు..

పవన్‌తో వేర్వేరుగా భేటీ

పవన్ ఆదేశాల మేరకు నడుచుకుంటా

అక్టోబరు 4న జనసేనలో చేరతా

నమ్మిన నేతలను వంచించారు: బాలినేని

వైసీపీ పరిస్థితి దారుణంగా ఉంది

22వ తేదీన జనసేనలో చేరుతున్నా : ఉదయభాను



వివరాలు 2లో..



## ఆ నీచులెవరో తేల్చండి

తిరుమల అపవిత్రతపై సీబీఐ విచారణ జరిపించాలి

సీఎం చంద్రబాబుకు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్

వివరాలు 2లో..

## బాధ్యులపై కఠిన చర్యలు

**అమరావతి, సెప్టెంబరు 19 (మనం న్యూస్):** తిరుమల ప్రసాదం త యారీలో నాసిరకమైన ముడిసరుకులు వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఆధారాలన్నీ పరిశీలించి, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ప్రసాదంలో జంతు సంబంధిత పదార్థాలు ఏవి వాడారనేది నివేదికలు నిర్దిష్టంగా చెప్తున్నాయన్నారు. గత ప్రభుత్వం తిరుమలలో భక్తులకు నాసిరకం భోజనం పెట్టి, తిరుమల తిరుపతి పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. గురువారం అమరావతి సచివాలయ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి హిందువులకు కలియుగ ప్రత్యక్ష దైవం. అలాంటి పవిత్రమైన తిరుమలను గత ప్రభుత్వం పూర్తిగా అపవిత్రం చేసింది. ఎన్టీరామారావు తిరుమలలో భక్తులకు అన్న ప్రసాదం అందించే కార్యక్రమం ప్రారంభించారు. దాన్ని కూడా నాశనం చేసే పరిస్థితికి వచ్చారు. పవిత్రమైన దేవాలయంలో అపవిత్రమైన ముడిసరుకులు వాడారు. ఇలాంటి దుర్మార్గులను ఏం చేయాలో నాకర్థం కావట్లేదు. తిరుమల ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభించాం. అన్న ప్రసాదానికి భక్తులు, దాతలు విరాళాలిస్తున్నారు. వేంకటేశ్వరస్వామికి ఎవరైనా అపచారం తలపెడితే ఈ జన్మలో కాకపోతే.. తర్వాత జన్మలోనైనా శిక్ష తప్పదు. చివరి కి వేంకటేశ్వరస్వామిని తీసుకెళ్లి, పెళ్లిళ్ల లో ఊరేగించే పరిస్థితికొచ్చారు. రాజకీ య ప్రయోజనాల కోసం వేంకటేశ్వర స్వామిని వాడుకోవడం సరికాదు. ఆధా రాలు దొరికాక అలాంటి వారిపై కఠిన చర్యలుంటాయి. ప్రసాదంలో జంతు సంబంధ పదార్థాలు ఏవి వాడారనేది నివేదికలు నిర్దిష్టంగా చెప్తున్నాయి. దీంతో కొంతమంది పారిపోయారు. కొందరిని తప్పించి, పవిత్రమైన నెయ్యి తెచ్చాం. నాణ్యత పెరగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు' అని అన్నారు. కాగా, రాష్ట్రంలో పేదల కడుపు నింపడానికి పెట్టిన అన్న క్యాంటీన్లకు దాతలు విరాళా లు ఇవ్వాలని చంద్రబాబు కోరారు. అన్నక్యాంటీన్ అంటే సేవాభావానికి స్ఫూర్తినిచ్చే కేంద్రం కావాలన్నారు. ఇప్పటికే 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించగా, ఇప్పుడు మరో 75 ప్రారంభిస్తున్నామని తెలిపారు. 'అన్నక్యాంటీన్లను గత ప్రభుత్వం చాలా దుర్మార్గంగా రద్దు చేసింది. మా ప్రభుత్వంలో 203 అన్న క్యాంటీన్లు పెట్టాలని నిర్ణయించాం. దేశంలో రోజూ 22లక్షల మందికి అక్షయపా త్ర సంస్థ భోజనం పెడుతోంది. అక్షయ పాత్రకు ప్రభుత్వం డబ్బులివ్వడం లేదు. దాతలిస్తున్నారు. సేవాభావంతో పనిచేసే సంస్థను విమర్శించడం దుర్మార్గం' అని విమర్శించారు. తొలుత పేదల కు సీఎం స్వయంగా భోజనం వడ్డించారు.

## రహదారులకు ఆమోదం


మొదటి పేజీతరువాయి...

ప్రభుత్వంపైనే పడిందన్నారు. రూ.290 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారని, వర్షాలు తగ్గిన వెంటనే పనులు మొదలు పెట్టాలని నిర్ణయించామన్నారు. నవంబర్ నుంచి పనులు మొదలు పెట్టి వంద రోజుల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్ర రహదారులను కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, మొత్తం 2 వేల కిలోమీటర్ల మేర ఇలా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని వివరించారు. పీపీపీ విధానంలో టోల్ వసూలు చేసి రహదారుల నిర్వహణ చేపడతామన్నారు. అమరావతి, అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే అదే రూట్ మ్యాప్ ఉంటుందని తెలిపారు.

## ఆ నీచులెవరో తేల్చండి

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):**తిరుమల అపవిత్రతపై తక్షణమే ఉన్నతస్థాయి కమిటీ వేయాలని లేదా సీబీఐతో విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబును ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారని, లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వును కలిపారని సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆమె గురువారం ఎక్స్లో స్పందించారు. సీఎం హోదాలో ఆయన చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని షర్మిల అన్నారు. తిరుమలను అపవిత్రం చేస్తూ, హిందువుల మనోభావాలు దెబ్బతిసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం వేంకటేశ్వరుడికి మచ్చతెచ్చేలా సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం



**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఉచిత ఇసుక హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యక్తిగత అవసరాల కోసం వాగులు, వంకల నుంచి ఇసుకను పూర్తిగా ఉచితంగా తీసుకెళ్లవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఉచిత ఇసుక నూతన పోర్టల్ను ఆవిష్కరించారు. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు 24 గంటలూ ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా, ఎక్కడి నుంచైనా, ఏ సమయంలోనైనా ఇసుక బుకింగ్ చేసుకోగలిగే విధంగా పోర్టల్ విధానాన్ని నవీకరించాలన్నారు. అయితే తర్వాతి రోజుకు అందుబాటులో ఉన్న ఇసుక మాత్రమే బుక్ అవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం దానిని వారం రోజులకు పెంచాలని ఆయన ఆదేశించారు. దీనివల్ల 7 రోజుల్లో అందుబాటులో ఉండే ఇసుకను ఎవరైనా బుక్ చేసుకునే వెసులుబాటు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇసుకను పొందగలిగే విధంగా పారదర్శకతకు పెద్దపీట వేయాలన్నారు. చిన్న చిన్న వాగులు, వంకల్లో ఉండే ఇసుకను సమీప గ్రామాల ప్రజలు ఉచితంగా తీసుకెళ్లే విషయంలో ఇబ్బందులు పెట్టవద్దని, వారు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుక తీసుకెళ్లగలిగేలా నిబంధనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ మైనింగ్కు అవకాశం లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. విజిలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. నూతన ఇసుక పోర్టల్ ద్వారా ఇసుక సరఫరాపై వివిధ దశల్లో అనుక్షణం నిఘా ఉంటుందని చెప్పారు. అధికారులు మొదలుకొని రవాణాదారుల వరకు ఎవరూ తప్పులు చేయలేని విధంగా పోర్టల్ను రూపొందించినట్లు వివరించారు. మరోవైపు.. ఇసుక సరఫరా విధానాన్ని థర్డ్ పార్టీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తుందని చెప్పారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్‌ఫ్రీ నంబరు 1800 599 4599కు లేదా ఈ-మెయిల్ dmgapsan&dcomplaintsyahoo.com ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుంచి తిరిగి సమాచారం అందిస్తారని సీఎంకు మంత్రి వివరించారు. గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్కుమార్ మీనా మాట్లాడుతూ.. రాష్ట్రమంతా ఒకే విధంగా రవాణా చార్జీలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇసుక రవాణా లారీల యజమానులు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తే చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించామన్నారు. లారీలకు జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఉచిత ఇసుక సరఫరాపై ఎప్పటికప్పుడు వినియోగదారుల స్పందన తెలుసుకుంటామని తెలిపారు.

# వైసీపీకి బాలినేని, ఉదయభాను గుడ్‌బై

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఆయన సన్నిహితులు గట్టి షాకే ఇచ్చారు. మాజీ మంత్రి, ఆయన సమీప బంధువు బాలినేని శ్రీనివాసరెడ్డి, అత్యంత ఆత్మీయుడిగా మెలిగిన జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి గుడ్బై చెప్పారు. గురువారం వారు వేర్వేరుగా విజయవాడలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్తో సమావేశమై చర్చలు జరిపారు. వారిని ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. అక్టోబరు 4న చేరతానని బాలినేని ప్రకటించగా.. ఈ నెల 22వ తేదీన తాను చేరుతున్నట్లు ఉదయభాను తెలిపారు. పవన్తో భేటీ అనంతరం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. తానెలాంటి డిమాండ్లూ పెట్టకుండా బేషరతుగా చేరుతున్నానని బాలినేని చెప్పారు. మంచి రోజు చూసుకుని పార్టీలో చేరతానని, పవన్కు వీలైతే అక్టోబరు 4న ఒంగోలులో సభ ఏర్పాటు చేసి పార్టీలో చేరే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని తన అనుచరులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు కూడా చేరతారని చెప్పారు. ప్రకాశం జిల్లాలోని ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జగన్ను వీడి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధిష్ఠానం ఆదేశిస్తే పార్టీలోకి వచ్చే నాయకులతో మాట్లాడతాన న్నారు. జగన్ విశ్వసనీయత బూటకమని.. ఆ పేరుతో నమ్మిన నాయకులను మోసం చేశారని విమర్శించారు. ఆయన విధానం పచ్చి మోసమన్నారు. ఆయన వైసీపీ పెట్టగానే మంత్రి పదవులు, ఎమ్మెల్యే పదవులు వదులుకుని ఆ పార్టీలో చేరిన 17మందిలో ఒక్కరికి కూడా కేబినెట్ విస్తరణ అనంతరం మంత్రివర్గంలో స్థానం ఇవ్వలేదని.. విశ్వసనీయతకు ఆయన మారుపేరయితే.. తన కోసం అన్నీ వదులుకుని వచ్చిన 17 మందినీ ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. పార్టీలో తనకు చాలా అవమానాలు ఎదురయ్యాయని, అవసరమైనప్పుడు వెల్లడిస్తానని తెలిపారు. పవన్ కల్యాణ్ తనను బాగా రిసీవ్ చేసుకున్నారని తెలిపారు. తాను అధికారం కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. తాను ప్రజల పరిస్థితిని వివరించడానికి వెళ్తే.. కొంత మంది జగన్ను బ్లాక్మెయిల్ చేయడానికి వెళ్లానంటూ విమర్శలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు బయటకు వచ్చాను కాబట్టి వైసీపీపై విమర్శలు చేస్తూ మాట్లాడనని.. తనపై ఎవరైనా విమర్శలు చేస్తే తప్పకుండా బుద్ధి చెబుతానన్నారు. పవన్ను కలవక ముందే తాను వైసీపీకి రాజీనామా చేశానని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్రెడ్డిపై ఉన్న ప్రేమతో వైసీపీలో చేరానని.. ఆ పార్టీలో ఉన్న సమయంలో అనేక సార్లు కన్నీరు పెట్టుకున్న రోజులు ఉన్నాయని ఆవేదనతో చెప్పారు. నాడూ, నేడూ జగన్ చుట్టూ అదే కోటరీ నడుస్తోందని విమర్శించారు. తాను కోరిన వెంటనే పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్కు కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు.

### జగన్ పట్టించుకోలేదు: ఉదయభాను

వైసీపీ పరిస్థితి దారుణంగా ఉందని ఉదయభాను చెప్పారు. ఎన్నికలకు ముందు అనేక సార్లు జగన్ను కలసి చెప్పినా పట్టించుకోలేదని.. మనసుకు కష్టం కలిగినందునే వైసీపీని వీడానన్నారు. వైసీపీలోని పరిణామాలు చూస్తుంటే ఆ పార్టీకి భవిష్యత్ లేదని స్పష్టమవుతోందని.. తమ భవిష్యత్ తాము చూసుకోవలసి ఉన్నందునే బయటకు వచ్చేశానని అన్నారు. తనతో ప్రయాణం చేసేవాళ్లను కూడా జనసేనలోకి ఆహ్వానిస్తున్నానని చెప్పారు. పవన్తో అన్ని విషయాలూ మాట్లాడానని... కూటమికి తగ్గట్టుగా వివాదాలకు తావు లేకుండా నడచుకుంటానని చెప్పారు. మాజీ మంత్రి బాలినేని కూడా పార్టీలో చేరుతున్నట్లు తెలిసిందన్నారు.

# రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

మొదటి పేజీతరువాయి...

అధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉందని.. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019 24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు, అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు తెలిపారు. సీఎం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం తెలిపారు. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి, మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి ఆఖఖీ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితో పాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి.

పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం? ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించి న కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఎలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

# మన్యం ధీరుడు చిత్రం ఒక అద్భుతం

- కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ప్రశంస
- నమోస్తుతే భారతమాత పాటకు జాతీయ అవార్డుకు సిఫార్సు చేస్తానని వెల్లడి
- కేంద్ర మంత్రి వీరేంద్రను హీరో ఆర్.వీ.వీ సత్యనారాయణతో కలిసిన బి.వి.రామ్
- కేంద్ర మంత్రి కోసం ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో మన్యం ధీరుడు చిత్రం ప్రత్యేక ప్రదర్శన
- అల్లూరి జీవిత చరిత్ర నేపథ్యంలో నిర్మించిన మన్యం ధీరుడు చిత్రం నేడు ప్రపంచ వ్యాప్తంగా విడుదల

**విశాఖపట్నం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత (సోషల్ జస్టిస్ , ఎంపవర్మెంట్ ) మంత్రి వీరేంద్ర కుమార్ ను.. చిత్ర దర్శకుడు ఆర్.వి.వీ.సత్యనారాయణతో పాటు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకున్నారు. విశాఖ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రిని సిరిపురంలోని సర్క్యూట్ హౌస్ లో గురువారం కలిసిన సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. ఇటీవల నిర్మించి విడుదలకు సిద్ధమైన మన్యం ధీరుడు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మన్యం ధీరుడు చిత్రాన్ని ఇంగ్లీషు సబ్ టైటిల్స్ తో కేంద్ర మంత్రి కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం కేంద్ర మంత్రివర్యులు మాట్లాడుతూ మన్యం ధీరుడు చిత్రం అద్భుతంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిని పొందే విధంగా చిత్రాన్ని నిర్మించారని దర్శకులు ఆర్.వి.వి. సత్యనారాయణ, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ని అభినందించారు. చిత్రం కథనం, టేకింగ్, విజువల్స్ ప్రతి ఒక్కటి ఉన్నత స్థాయి ప్రమాణాలతో ఉన్నాయన్నారు.ఈ చిత్రంలోని.. నమోస్తుతే భారతమాత పాటకు జాతీయ ఉత్తమ అవార్డు లభించే విధంగా తన వంతుగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### - సామాజిక న్యాయం కోసం ఆనాడే పోరాడిన అల్లూరి



అంతకు ముందు.. బి.వి.రామ్ కేంద్ర మంత్రితో మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ఆనాడే అల్లూరి సీతారామరాజు ఉమ్మడి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో బ్రిటిష్ వారితో పోరాటం చేశారన్నారు. పంట పండించే వారికే ధర ను నిర్ణయించే హక్కు ఉండాలని, మనిషిలో అజ్ఞానానికి, మూర్ఖత్వానికి కారణమయ్యే మద్యానికి దూరంగా ఉండాలని అల్లూరి బలంగా సంకల్పించాలన్నారు. అదే విధంగా వైద్యం .. అజ్ఞానాన్ని దూరం చేసే చదువు అందరికీ రావాలని అల్లూరి సీతారామరాజు ఎంతగానో పరితపిం చేవారన్నారు. ఈ క్రమంలోనే ఆనాటి బ్రిటిష్ పాలకులతో పోరాటం చేస్తూ యుక్త వయ సులోనే అల్లూరి సీతారామరాజు తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని ప్రస్తా వించారు. ఈ నేపథ్యంలోనే ఆర్.వి.వి సత్యనారాయణ నటించి, దర్శకత్వం వహించిన మన్యం ధీరుడు ఈ నెల 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ చిత్రం లో భరతమాతను కీర్తిస్తూ చిత్ర దర్శకుడు హీరో ఆర్ వి వి సత్యనారాయణ స్వయంగా పాడిన నమోస్తుతే.. భారతమాత పాటకు పాటకు జాతీయ అవార్డు ఇవ్వాలని కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు.

## న్యాయం చేయండి

మొదటి పేజీతరువాయి...

చూశారన్నారు. జెత్వానీ మీద కేసును విత్‌డ్రా చేసుకుంటే ఆమె మీద పడిన మచ్చ పోతుందన్నారు.

### కేసులో ఎవరున్నా శిక్షపడేలా చేస్తాం: అనిత

జెత్వానీ కేసులో ఎంతటి వారున్నా శిక్షపడేలా చేస్తామని హోంమంత్రి అనిత అన్నారు. సచివాలయంలో కుటుంబ సభ్యులతో సహ తనను కలిసిన జెత్వానీకి మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అందుకు ప్రభుత్వం, హోంమంత్రికి జెత్వానీ కృతజ్ఞతలు తెలిపారు. కేసు ముగిసే వరకూ విజయవాడలో ఉన్నప్పుడు తనకు భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

## యువతే దేశ భవిష్యత్

- కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్



**మధురవాడ, సెప్టెంబరు 19 (మనం న్యూస్):** దేశ భవిష్య త్, శక్తి యువతేనని కేంద్ర సామాజిక న్యాయం సాధికార శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్ అన్నారు. గురువారం మధురవాడ మిథిలాపురి ఉడా కాలనీలోని గ్రీన్ వ్యాలీ పౌండేషన్ని ఆయన ఎన్ఏపీడీడీఆర్ కార్యక్రమంలో ఏపీ-ఎస్ఎల్సీఏల సందర్శనలో బాగంగా దీనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ వ్యసన విమోచనలో చికిత్స పొందుతున్న యువత, ఇతర రోగులతో ఆప్యాయంగా మాట్లాడారు. అలాగే ఇక్కడే ట్రీట్ మెంట్ తీసుకుని వ్యసనం నుంచి విమోచన పొంది ఇక్కడే పని చేస్తున్న, ట్రీట్ మెంట్ ద్వారా నయం అయిన వారితో మాట్లాడారు. ట్రీట్మెంట్ తీసుకుంటున్న యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యుతవ వ్యసనాలు, మత్తుకు బానిసలు కాకూడదన్నారు. ప్రధాన మంత్రి మోడి ఆధ్వర్యంలో చేపడుతున్న నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ముత్తు నుంచి విముక్తి కలిగించడానికి ఎన్జీవోలు, బ్రహ్మ కుమారీస్, పండిట్ రవిశంకర్ తదితర సంస్థలుతో ఎమ్మేయూలు చేసుకుంటున్నట్టు చెప్పారు. దీని కోసం కొన్ని సంస్థలకు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్టు చెప్పారు. పూర్తి స్థాయిలో మాదక ద్రవ్యాలు నిర్మూలన చర్యచేపడతామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ గ్రీన్ వ్యేలి పౌండేషన్ నిర్వాహకురాలు ఉమా రాజ్ను అభినందించారు. సిబ్బంది. ఇక్కడ చికిత్స పొందుతున్న వారు మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్, తహసీల్దారు పాలికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్ర కార్మికులకు జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందజేత




**విశాఖపట్నం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** సఫాయి మిత్ర కార్మికుల సంక్షేమం, ఆరోగ్యమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రత్వ శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జోన్ 3 లాసన్స్ బే కాలనీ ఎం.ఎస్.ఎఫ్-3 లో జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి సఫాయిమిత్ర కార్మికులకు జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సఫాయిమిత్ర కార్మికులు భూగర్భ డ్రైనేజీలో దిగి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవలసి వస్తుందని అందుకు ఏ ఒక్క సపాయిమిత్ర కార్మికుడు మ్యాన్ హోల్ లో దిగకుండా వారి కొరకు నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులకు స్వచ్ఛత ఉజ్వల యోజన పథకం కింద ప్రత్యేకమైన రెండు జెసిబి వాహనాలను, నమస్తే అనే కార్యక్రమం కింద సఫాయిమిత్ర కార్మికులకు పనిముట్లను అందించడం జరిగిందన్నారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికులకు భూగర్భ డ్రైనేజీలో దిగి పని చేయకుండా ప్రత్యేకమైన వాహనాలను జీవీఎంసీ సమకూర్చిందని, ఇప్పటికే జీవీఎంసీ 15 వాహనాలను సఫాయి కార్మికులకు అందించిందని, ఒక్కొక్క వాహనం ఐదు మంది కార్మికులకు గ్రూపుగా కలసి వాహనాలను వినియోగించడం జరుగుతుందన్నారు. ఆ వాహనాల ద్వారా వచ్చిన అద్దె వారి కుటుంబ అవసరలకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛ భారత్ మిషన్ రూపోందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపథ్యంగా స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించడం, వారి సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు, భీమా యోజనాలను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ నొల్లి నూకరత్న, జోనల్ కమీషనరు-3 శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు క్రిష్ణారావు, సహాయ వైద్యాధికారి క్రిష్ణం రాజు తదితరులు పాల్గొన్నరు.

# పోలీసులకు ప్రశంసల జల్లు..

- గణేష్ నిమజ్జనం వేడుకల్లో డీజే సౌండ్స్ చెక్ పెట్టడంలో సక్సెస్
- గతం కంటే భిన్నంగా శోభాయాత్ర
- నూతన ఒరవడికి నాంది పలికిన పేట జిల్లా
- ప్రజలకు అవగాహన కల్పించి.. ఆచరింపజేసిన ఖాకీలు
- ఇదే తీరు కొనసాగించాలే అంటున్న నేటిజన్లు






**సూర్యాపేట,సెప్టెంబర్ 19(మనం ప్రతినిధి) :** గణేష్ శోభాయాత్ర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అటు అధికార యంత్రాంగం ఇటు పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకుంది.అయితే గతంలో ఎన్నడ లేనివిధంగా జిల్లా వ్యాప్తంగా డిజె సౌండ్స్ లకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టడంలో సక్సెస్ అయిన పోలీసులపై నేటిజన్లలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. గతంలో శోభాయాత్రల నేపథ్యంలో ఇష్టం వచ్చినట్లుగా డీజే సౌండ్ లతో యువకుల నృత్యాలు వాహనదారులు పాదాచార్యులు తో పాటు ప్రజలు కొంత ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు లేకపోలేదు ఇలాంటి సంఘటనలకు ఈ ఏడాది పూర్తిస్థాయిలో చెక్ పెట్టే విధంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న జిల్లా పోలీస్ శాఖ ప్రణాళిక ప్రకారం ఈ సంవత్సరం వేడుకల్లో ముందస్తుగానే గణేష్ ఉత్సవ కమిటీ. అదేవిధంగా యువకులకు జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతి సంఘం సమావేశం నిర్వహించడం తెలిసింది. పేట జిల్లా వ్యాప్తంగా డీఎస్పీలు ఆర్డీవోలు ఎస్ఐలు ఎమ్మార్వోలు వారి వారి పరిధిలో పోలీస్ కళ బృందాలచే అవగాహన కల్పించి డిజె సౌండ్ వాటి వల్ల జరిగే అనర్ధాలు ముఖ్యంగా గుండె పోటుకు సంబంధించి ఇప్పటికే పలువురు మృత్యువాత పడ్డ సందర్భాలను గుర్తుచేస్తూ డిజె సౌండ్ బాక్స్ నిషేధించి యువత ఆదర్శంగా ఉండాలి, తగాదాలు పెట్టుకోవద్దు, రెచ్చగొట్టవద్దు, సమావేశాల ద్వారా, సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడంలో సక్సెస్ అయ్యారు. దీంతో గత రెండు రోజులుగా ప్రజల నుండి ఈ సంవత్సరం శోభాయాత్ర నిర్వహణపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి డిజె సౌండ్ లకు చెక్ పెట్టడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.దారి పొడుగునా శోభాయాత్రను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలు అధిక సంఖ్యలో రోడ్లపైకి వచ్చి శోభయాత్ర తిలకించడం గతంలో ఎన్నడూ చూడలేదని ఇది కేవలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిత్యం అవగాహన కల్పించి విస్తృతస్థాయిలో దానిని ప్రచారం చేయడం ప్రధాన కారణంగా కనిపిస్తుందని పలు అభిప్రాయపడుతున్నారు. ఇదే ఒరవడికి నాంది పలికిన తీరు ఇక్కడితో ఆగిపోకుండా ప్రతి సంవత్సరం ఉత్సవం ఏదైనా ఇలాంటి నిబంధనల ప్రకారం యువత నడుచుకునే విధంగా చొరవ చూపాలని పోలీస్ శాఖను యువకుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది గణేష్ శోభాయాత్రలో పోలీసుల ప్రత్యేక ప్రణాళిక తో ప్రజలకు అవగాహన కల్పించి ముఖ్యంగా డిజె సౌండ్లకు చరమగీతం పాడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నెటిజెన్లు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వార్డుల వారీగా ఓటర్ జాబితాపై ప్రజా ప్రతినిధులతో సమావేశం

- మహిళ సంఘాల సభ్యులతో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం వార్డుల వారీగా ఫోటో ఎలక్టోరల్ రోల్స్‌ను గ్రామ పంచాయతీలో ప్రచురించిన సందర్భంగా వీటి అభ్యంతరములపై గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓ కార్యాలయములో ఎంపీడీఓ కరుణాకర్ రావు సమావేశము ఏర్పాటు చేసినారు.అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమములో భాగంగా మహిళ సంఘాల సభ్యులతో ఎంపీడీఓ కరుణాకర్ రావు సమావేశము ఏర్పాటు చేసినారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ వ్యక్తిగత పారిశుద్ధ్య పాటించాలని కోరినారు. అదేవిదంగా గ్రామ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్స్ అట్లాగే హెల్త్ సెంటర్స్ పరిసర ప్రాంతాలలో శ్రమదానం కార్యక్రమములు నిర్వహించలాని తెలిపారు.వ్యక్తిగత పారిశుద్ధ్య పాటీంచాలని మరియు దోమల బారిన పడకుండా దోమ తెరలు ఉపయోగించాలని మండల కేంద్రంలోని గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించాలని తెలియజేసినారు.మహిళ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో ఎండీ మోహసీన్ బిన్ అహ్మద్ ఎంపీవో , శేషయ్య ఏపీఎం , సయ్యద్ అమిర్ అలీ సూపరిడెంట్ మరియు కార్యాలయ సిబ్బంది, పి. దుర్గయ్య పీఎస్ , వై.ఉమ మహేశ్వర్ సీ ఓ,రవికుమార్ బిల్ – కలెక్టర్, ఇంచార్జి పిఎస్ చాంప్ల తండ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ నిర్మించాలని రోడ్డుపై రాస్తారోకో

**తిరుమలగిరి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు గురువార రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అండర్ పాస్ నిర్మించాలని,లేని యెడల రోడ్డు పనులు నిలిపివేయాలంటూ నినాదం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. గతంలో తుంగతుర్తి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుకు, ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదని అందుకే రోడ్డుపై నిరసన చేస్తున్నామని వారు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తొండ గ్రామంలో నిర్మాణాలు చేయాలని అధికారులు కోరారు.

# వచ్చే శుక్రవారం నాటికి విద్యార్ధులకు స్క్రీనింగ్ టెస్టులు పూర్తి చేయాలి



- తక్కువ బరువుతో బాధపడుతున్న విద్యార్ధులను గుర్తించాలి
- 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేటట్లు చూడాలి
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**నల్లగొండ,సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలో విద్యార్థుల కు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో పోషణ అభియాన్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు, అంగన్ వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిడిపిఓలు, వైద్యాధికారులు ఆర్ బి ఎస్ కే కింద అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని అన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలు, వయసుకు తగ్గ బరువు లేమితో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని ,అనంతరం వారికి సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని ,ఈ విషయంలో తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, దేవరకద్ర, మిర్యాలగూడ ,నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రులలో 24 గంటలు ప్రసవాలు జరిగే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అందు వలన అంగన్వాడీ టీచర్లు ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీలు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు అయ్యేలా చూడాలని, దీనివల్ల ఆపరేషన్లు జరిగే సంఖ్య తగ్గుతుందని తెలిపారు. అలాగే మహిళ గర్భం దాల్చిన తర్వాత తక్షణమే రిజిస్ట్రేషన్ చేయించడం, ప్రతినెలా క్రమం తప్పకుండా ఏఎన్ సి పరిశీలన, మందులువినియోగం తదితర వాటన్నింటిపై నిర్లక్ష్యం లేకుండా డెలివరీ అయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రాథమిక పూర్వ విద్యను అంగన్వాడి కేంద్రాల ద్వారా తప్పనిసరిగా ఇవ్వాలని, ఇందుకుగాను అంగన్వాడీ కేంద్రాలు పద్ధతి ప్రకారం పని చేయాలని అన్నారు.అంగన్వాడీ టీచర్లు ప్రత్యేకించి పని విభజనను చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం కేంద్రాలు పని చేయాలని,ఉదయం 9 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నూటికి నూరు శాతం కేంగంటలను నడపాలని, అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లల హాజరు తప్పనిసరిగా 90% ఉండాలని, ప్రభుత్వం అనుమతించిన ఆమోదించిన సిలబస్ ను తప్పకుండా పిల్లలకు బోధించాలని ,నెలవారీగా చేసే కార్యక్రమాలపై షెడ్యూల్ ను రూపొందించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే సేవలను సరైన విధంగా లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని, రికార్డులను సవ్యంగా నిర్వహించాలని అన్నారు. ఇకపై గ్రామపంచాయతీ తనిఖీ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలను సైతం తనిఖీ చేస్తామని చెప్పారు. మరుగుదొడ్లు లేని 240 అంగన్వాడి కేంద్రాలలో రానున్న 15 రోజుల్లో నిర్మించాలని డిపిఓ ను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు నిర్వహించే బి ఎల్ ఓ విధులు, తదిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ ఇన్చార్జి అధికారి రాజ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిపి ఓ మురళి, మెప్మా పీడీ కరుణాకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోషణ అభియాన్ పై రూపొందించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

# మాల మహానాడు జిల్లా కార్యాలయం ప్రారంభం

- హాజరైన రాష్ట్ర రాష్ట్ర కన్వీనర్ జి చెన్నయ్య

**నల్లగొండ ,సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** నల్లగొండ జిల్లాలోని మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన నూతనంగా ఏర్పాటు చేసిన గా జిల్లా కార్యాలయ ప్రారంభ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ జి చెన్నయ్య రావడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని. మాలమహానాడు నాయకులు కార్యకర్తలు జి చెన్నయ్యని పూలతో సాదరంగా ఆహ్వానించి జిల్లా కార్యాలయ ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జి చెన్నయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ కార్యాలయం నుండి కార్యాచరణ మొదలు పెడతామని మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మరియు ఉద్యోగస్తులు కవులు కళాకారులు అంబేద్కర్ వాదులు అందరూ కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉదృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు గారి అధ్యక్షతన చెన్నయ్యని శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు బూరుగుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, తలమల్ల హసన్ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పరిమి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకురాల సప్పిడి సావిత్రి ,రాష్ట్ర నాయకులు,గోలి సైదులు, సంద యాదగిరి.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ , మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్,జిల్లా అధ్యక్షులు చింతమల బాలకృష్ణ , జిల్లా అధ్యక్షులు యాదగిరి, మాల మహానాడు నల్లగొండ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బోగారి అనిల్ కుమార్,మాలమహానాడు నల్గొండ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అంగ్గరాజు స్వర్ణలత ,యాదాద్రి భువనగిరి జిల్లా నాయకురాలు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన మహిళ కార్యదర్శి దామల విజయ, నల్లగొండ జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు రొయ్య కిరణ్ , మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సంద వరప్రసాద్, మాలమహానడు నిడమనూర్ మండల ఉపాధ్యక్షులు నాగటి సృజన్, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్‌కు తగ్గిన వరద ఉధృతి

- మొత్తం గేట్లు మూసివేత



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు గురువారం శ్రీశైలం నుంచి వస్తున్న వరద ప్రవాహం బాగా తగ్గిపోవడంతో ప్రాజెక్ట్ మొ త్తం గేట్లు అధికారులు గురువారం ఉదయం మూసివేశారు. బుధవారం రాత్రి వరకు 70 వేల క్యూసెక్కులకు పైన ఇన్ ఫ్లో కొనసాగినపుడు రెండు గేట్ల ద్వారా కొనసాగిన నీటి వి డుదల గురువారం ఉదయానికి ఇన్ ఫ్లో 30 వేల క్యూసెక్కులకు చేరుకోవడంతో అధికారులు ప్రాజెక్ట్ గేట్లు మొత్తం మూసివేశారు.సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు 589.70 అడుగులుగా ఉండి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలకు గాను 311.1486 టీఎంసీలుగా ఉన్నది . ఒకవేళ ప్రాజెక్ట్ కు మళ్లీ ఎగువనుంచి వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంటే ప్రాజెక్టు గేట్లు మళ్లీ తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29191 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 2236 క్యూసెక్కులు, ఎడమకాలువ ద్వారా 4613 క్యూసెక్కులు, ఎస్ఎల్బిసి ఎమ్మార్పీ ద్వారా 1800క్యూసెక్కులు లోలెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్ఫ్లోగా 38440 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉండటంతో అంతే మొత్తాన్ని అవుట్ ఫ్లోగా దిగువకు విడుదల చేస్తున్నారు.

## భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

**నల్లగొండ,సెప్టెంబర్ 19 (మన న్యూస్) :** భారత ఆహార సంస్థ, నల్గొండ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరుపబడుతున్న స్వచ్ఛత యే సేవ కార్యక్రమంలో భాగంగా, సంస్థ ఉద్యోగులు ఈ రోజు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ () డా. రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలల స్వప్నమైన వికసిత భారత సాధనకు స్వచ్ఛ భారతమే ముఖ్య సోపానమని అభిప్రాయపడ్డారు. రామగిరి లోని సంస్థ జిల్లా కార్యాలయం నుండి ఉద్యోగులు క్లాక్ టవర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు.కార్యక్రమంలో, సీనియర్ అధికారులు కె ఎన్ కె ప్రసాద్, రఘుపతి, బిల్ల శ్రీనివాసరావు, కె కె షా, జయ కుమార్, పట్నాయక్, సుకుమార్ మరియు సెక్షన్ ఉద్యోగులు సతీష్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## వెల్లటూరు కాలనీలో దొంగల బీభత్సం

- కత్తులతో బెదిరించి బంగారం నగదు అపహరణ



**మేళ్లచెరువు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** మేళ్లచెరువు మండల పరిధిలోని వెల్లటూరి కాలనీ వద్ద గల ఓ ఇంటిలో గురువారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. కత్తులతో బెదిరించి బంగారం డబ్బు అపహరించారు. మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ కథనం ప్రకారం వెల్లటూరు కాలనీ సమీపంలోని తమ్మిశెట్టి వెంకయ్య అనే వ్యక్తి ఇటుక బట్టి వ్యాపారం చేస్తున్నాడని, ఎప్పటి మాదిరిగా బుధవారం తన కుటుంబ సభ్యులతో తన ఇంటి ముందు నిద్రిస్తుండగా. తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమీపంలో మూతికి మాస్కులు వేసుకొని వచ్చిన ఐదుగురు దుండగులు వెంకయ్యను కత్తులతో బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారు. ఇంట్లో ఉన్న 50వేల రూపాయల నగదు, దాదాపు ఏడు తులాల బంగారం వస్తువులు అపహరించి పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సంఘటన స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి చోరీ. వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్పీ అన్నారు. ఆయన వెంట ఏఎస్పీ నాగేశ్వరరావు డిఎస్పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు చింతలపాలెం ఎస్సైలు పరమేష్,సైదిరెడ్డి ఉన్నారు.

## వలిగొండలో ఎమ్మెల్యే కుంభం సుడిగాలి పర్యటన



**వలిగొండ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం వలిగొండ పట్టణ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు వార్డు వార్డును అధికారులు కార్యకర్తలతో కలిసి తిరిగారు. నిరుపయోగంగా ఉన్ననీళ్ల ట్యాంకులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి పలు డ్రైనేజీలను పరిశీలించి వీటన్నింటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంకా మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల నుండి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది సమయానుకూలంగా విధులకు హాజరవుతున్నారా లేదా అనేదానిపై కూడా ఆయన ఆరా తీశారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఆయన సూచించారు. ప్రస్తుతం వివిధ రకాల వ్యాధులు సోకుతున్న నేపథ్యంలో మెడికల్ ఆఫీసర్లు కచ్చితంగా రెగ్యులర్గా విధుల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే అన్నారు. ఇంకా ఆయన పలు వార్డులలో పర్యటిస్తూ మహిళల ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే కుంభం అన్నారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో వీధిలైట్లు కచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ అధికారులు, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్, సురేందర్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట్, పాపిరెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, కొండూరు భాస్కర్, నాగేశ్వర్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, వంగాల అశోక్ గౌడ్, బొలుగుల నరసింహ తదితరులు ఉన్నారు.

## కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాట



**మేళ్లచెరువు,సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** సి ఐటియు ఆధ్వర్యంలో మేళ్లచెరువు మండలంలో గురువారం వివిధ రంగాల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు మాట్లాడుతూ మండలంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ . అవుట్సోర్సింగ్. కార్మికుల సమస్యలపై సర్వేలు నిర్వహిస్తూ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని వారు విమర్శించినారు. కార్మికులకు పని భద్రత కనీస వేతనం 26,000 ఇవ్వాలని,సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులు ఇతర ప్రాంతాల నుండి వచ్చి చాలీసాలని వేతనాలతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యలపై స్పందించని ప్రభుత్వం సంబంధిత అధికారులని వారన్నారు. సిఐటియు అనునిత్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని వారన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించుకోవాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు. గురవయ్య జగన్ రాములమ్మ .జై వెంకటేశ్వర్లు. రాములు. కేశాలు. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి

- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌ని కోరిన మంత్రి తుమ్మల
- అధికారులు అలసత్వం వీడాలి
- ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా చూడాలి
- రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి తమ్మల ఆదేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 19 (మనం బ్యూరో):** సాగర్ ఎడమ కాలు వ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభా వంతో వరదల వల్ల నాగార్జున సాగర్ ఎడ మ కాలువ కు గండ్లు పడ్డాయని కాలువ మరమ్మత్తు పనులు త్వరగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ మేరకు నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యద ర్శి రాహుల్ బొజ్జా కు సూచించారు. కాలువ మరమ్మ త్తులు పనులు నత్తనడకన సాగుతూ ఉండటంతో మంత్రి తుమ్మల అధికార యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగం కు నష్టం లేకుండా పంటలు ఎండి పోకుండా ఇరిగేషన్ అధికారులు రెండు రోజుల్లో మరమ్మతుల పనులు పూర్తి చేసి సాగర్ ఆయకట్టు కు నీరు విడుదల చేయాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకూడదని సూచించారు. యుద్ధ ప్రా తిపదికన పనులు చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకో వాలని ఆదే శించారు. నీటి వృధాను అరికట్టేందుకు ఎక్కడా కూడా గండ్లు లేకుం డా చూడాలన్నారు. కాలువ కట్టలను పటిష్టం చేయాల ని ఆదేశిం చారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుం డా ఉండే లా అధికార యంత్రాంగం పరివేక్షించాలని సూచించారు. చివరి ఆ యకట్టు రైతులకు నిరందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యం కనుగుణంగా ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పనిచేయా లని మంత్రి సూచించారు.

## 28న జాతీయ లోక్ అదాలత్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి):** సెప్టెంబర్ 28న జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కా రం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యద ర్శి జి.భానుమతి గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలు లో ఇన్స్యూరెన్స్ కంపెనీ న్యాయవాదులతొ జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు.ఇన్స్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసు లను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జర గాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదా రులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్స్యూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్క రించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమి నల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించుకోవాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్స్యూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీని యర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి. రామచంద్ర రెడ్డి,అనుబ్రోలు రాంప్రసాదరావు,భాగం మాధ వ రావు,ఆర్.విజయ్ కుమార్,మెందు రాజమల్లు,పి. నాగేశ్వరరావు, చి రంజీవి రావు,బి.దేవదాస్ అంబటి రమేష్,శివప్రసాద్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల భారీ విరాళం




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి):** తెలం గాణ సచివాలయంలో గురువారం వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతం 10 కోట్ల 25 లక్షల 65 వేల 273.18 రూపాయల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి అందజేస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగ రేణి సిఎండి బలరాం , రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్య దర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ఐఎన్టియు సి రాష్ట్ర నాయకులు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** సాధార ణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెం డగే వైద్యాధికారులకు సూచించారు. గురువారం నాడు జిల్లా కలెక్ట ర్ బొమ్మలరామారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించి పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను, మందుల స్టాక్ వివ రాలను, రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్స హించాలని, అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవ సరమైన చోట ఇంటింటి జర సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు. అనంతరం మండ ల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణ మాఫీ వివరాలను పరిహాలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీని వాస్, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.

# ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు రుణాలు

- మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వ్యాపారాలను ప్రారంభించాలి
- మండల సమైఖ్య భవనంలో అదనపు టాయిలెట్ నిర్మాణానికి చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందే దిశగా కృషి
- కూసుమంచి జీవన జ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**కూసుమంచి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఆర్థికంగా ఎదిగేందు కు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ము జమ్మిల్ ఖాన్ కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద మం డల సమైఖ్య భవనంలో నిర్వహించిన జీవన జ్యోతి మండల సమాఖ్య 18 వ వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ మహిళా సంఘాల యొక్క ప్రాముఖ్యత, మహిళా సంఘాలు పాటించాల్సిన పంచ సూత్రాలు, తదితర అంశాలను వివరించారు. మహి ళా సంఘాలు బ్యాంకుల ద్వారా అందే రుణాలతో వ్యాపారాలు చేసి లాభాలు పొందాలని, దీని వల్ల మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధిస్తా రని అన్నారు. మార్కెట్ లో ప్రస్తుతం డిమాండ్ ఉండి పెట్టుబడి పెడితే న డిచే, మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను మహిళా సంఘాలు ఎన్ను కోవాలని, లాభదాయక వ్యాపారాలపై చర్చించుకునేందుకు మహిళా సం ఘాలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించు కోవాలని అన్నారు. మనం ప్రారంభించే వ్యాపార యూనిట్ మన దగ్గర లాభాలతో నడుస్తుందో లేదో ముందస్తుగా పరిశీలించుకోవాలని, అలాగే అందుబాటులో ఉన్న వనరులకు కొంత తోడ్పాటు అందిస్తే వచ్చే లాభాలను సైతం పరిశీ లించాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారాలు ప్రారంభించే సమయంలో, అందులో గల అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకునే ప్రయ త్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలుగా మనల్ని నలు గురు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజం అభివృద్ధికి సైతం మ హిళా సంఘాలు దోహదపడాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే అడ్డుకోవాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందితే వెం టనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. రాబోయే మండల సమై ఖ్య సమావేశాల్లో వైద్య అధికారులు, వ్యవసాయ అధికారులు, ఇతర అధి కారులు వస్తారని అవసరమైన సమాచారం, సందేహాలు అడిగి తెలుసు కోవాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి 60 శాతానికి పైగా బిల్లులు చెల్లించామని, మరో 15 రోజుల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మండల సమైఖ్య భవన ంలో అదనపు టాయిలెట్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొ ందించి, పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఏపిఎం ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించి వెనుకబడిన వారిపై శ్రద్ధ వహి స్తూ వారి విద్యా ప్రమాణాలు పెరిగే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగ్గా హాజరు కాకపోతే మహిళా సంఘాల సభ్యులు వెంటనే ఎంఈఓ లకు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా తర గతి గదిలో బోధించే విధానాన్ని మార్పు వచ్చేలా కృషి చేస్తున్నామని, ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ సమావే శానికి తప్పనిసరిగా హాజరు కావాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపా ధ్యాయులు జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రైవేట్ కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశా లల్లో అందుబాటులో ఉన్నారని, ప్రస్తుతం ఉన్న లోపాలను సైతం సవరి ంచే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చది వించాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు కలెక్టర్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామ ంలో బిఎన్ఆర్ నాటుకోళ్ల ఫామ్, గట్టు సింగారంలో మిల్క్ డెయిరీ లకు ప్రారంభోత్సవం చేశారు. యూనిట్ ప్రారంభానికి కారణం, అనుభవం, యూనిట్ లో ఖర్చు, శ్రమ, ఎంత ఆదాయం వస్తున్నది, మార్కెటింగ్ తది తర విషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. జుజ్జుల్ రావుపేట లోని నాటు కోళ్ళ ఫారం ప్రొప్రయిటర్ రాణి, నాటుకోళ్ల ఫారంతో పాటు, డెయిరీ, రొయ్యల చెరువు, ఆర్గానిక్ పద్ధతిలో వరి సాగు వివరాలు అడిగి తెలుసు కున్నారు. నాటు కోడి పిల్లలు ఎక్కడి నుండి తెస్తున్నది, వ్యాధి నియంత్రణ కోసం చర్యలు, దాణా, అవుతున్న మొత్తం ఖర్చు, మార్కెటింగ్ ఎక్కడ చేస్తున్నది, ఎంతమేర ఆదాయం పొందుతున్నది వివరాలు అడిగి తెలుసు కున్నారు. నాటు కోళ్ళ పెంపకం, రొయ్యల చెరువు, డెయిరీ యూనిట్లు, ఆర్గానిక్ వరి వ్యవసాయం ఒక దానికి ఒకటి సంబంధం ఉన్న యూనిట్లు చేపట్టడంపై కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 10 మంది ఆసక్తి గల, ఖచ్చితంగా యూనిట్లు నెలకొల్పే వారిని గుర్తించి, అవగాహన, స్ఫూర్తి కోసం రాణి వద్దకు పంపే ప్రణాళిక చేయాలని డిఆర్డీవో ని కలెక్టర్ ఆదే శించారు. యూనిట్ల ఇన్స్యూరెన్స్ ప్రక్రియ కు చర్యలు తీసుకోవాలని, ప్రకృతి విపత్తులు, ప్రమాదాల వల్ల నష్టం కలిగితే, ఇన్స్యూరెన్స్ తో ఊరట లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అద్దనపు డిఆర్డీవో నూరోద్దీన్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, డిఆర్డీఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూడైస్ పోర్టల్‌లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
- ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన
- ప్రతి నెల మూడో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
- యూడైస్‌పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో):** యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో విద్యా సంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో యూడైస్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాఠశాలలకు, కళాశాలలకు సంబంధించిన సమాచారం ఆన్‌లైన్‌లో యుడైస్ లో నమోదు చేసే ప్రక్రియ , తదితర వివరాలను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లా డుతూ ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు, కళాశా లల సంపూర్ణ సమాచారాన్ని యుడైస్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రైవే ట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తప్పనిసరిగా అందజేయాలని, సరైన సమాచారం సేకరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యుడైస్ పోర్టల్ లో వివ రాలు నమోదు చేసేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికా రులకు అందజేసి సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రైవే ట్ పాఠశాలలోని స్కూల్ బస్సుల డ్రైవర్లందరికీ ట్రాఫిక్ నియమ నిబంధనలు, చిన్నపి ల్లలు వాహనంలో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రైవే టు పాఠశాలల డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే డ్రైవర్లందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవో చెక్ చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాథ మిక పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్‌లపై టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్య క్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశా లల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. తరగతి గదులలో టీఎల్ఎం ప్రకారం విద్యాబోధన జరగాలని అదనపు కలెక్టర్ సంబం ధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ పాఠశాలలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు విద్యార్థులకు అవసరమైన మెటీరియల్స్, ఇతర శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమా వేశంలో డిఇఓ సోమశేఖరశర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, జిల్లా గిరి జన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఆర్.సి .ఓ.లు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రోగ్రామ్ అధికారి రామకృష్ణ, అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ప్రభుత్వ వైద్య కళాశాల నం దు ఖాళీగా ఉన్న పలు పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామ కానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30 తేదీ లోపు ఆఫ్ లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వ ర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ల్యాబ్ అటెండెంట్స్-15, స్టోర్ కీపర్/డాటా ఎంట్రీ ఆపరే టర్/స్టెనో/టైపిస్ట్/రికార్డ్ క్లర్క్/రికార్డ్ అసిస్టెంట్-7, రేడియోగ్రఫీ టెక్నీషి యన్(ఆర్థో)-3, రేడియోగ్రఫీ టెక్నీషి యన్(ఇసిజి)-2, రేడియోగ్రఫీ టెక్నీషి యన్(సిటీ-స్కాన్)-3, అనేస్థీషియా టెక్నీషియన్-4, ధోభీ/ప్యాకర్స్-4, ఎలక్ట్రిషియన్-2, ప్లంబర్-1, డ్రైవర్ హెవీ వెహికిల్-1, థియేటర్ అసిస్టెం ట్-4, గ్యాస్ ఆపరేటర్-2, వార్డు బా య్-4, మొత్తం 52 పోస్టులు ఉన్న ట్లు ఆయన అన్నారు. విద్యార్హతలు, నియమ నిబంధనలు కళాశాల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్‌లో పొందుపర్చి నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఓటరు జాబితా పారదర్శంగా తయారుచేయాలి



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్19 (మనం న్యూస్):** ఓటరు జాబితా పక్కాగా పారదర్శకంగా రూపొందిం చాలని ఎంపీడీవో దారా శ్రీనివాస్ అ న్నారు. గురువారం నాగారం మండ ల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేర కు ఈనెల 13న ప్రచురించబడిన ము సాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ కార్య దర్శులకు దరఖాస్తు సమర్పించవ చ్చని తెలిపారు. పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26లోగా పరిష్కరి ంచడం జరుగుతుందని తెలిపారు. ఆనంతరం పార్టీల ప్రతినిదులు తమ సలహాలు, సూచనలు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో కె. మార య్య, సూరిటెండెంట్ ముత్తయ్య, నా యకులు కూరం వెంకన్న, ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య, సం పెట కాశయ్య, చిప్పలపల్లి నాగార్జున, పేరాల శ్రీనివాస్, కడియం కుమార్, పులుసు శేఖర్‌గౌడ్, హుస్సేన్, బి. లింగయ్య, రావన్, యాకూబ్‌ఆలీ తది తరులు పాల్గొన్నారు.

# నలుగురు మిలీషియా సభ్యుల అరెస్ట్

- డిసిఎం వ్యాన్, పడవలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనం సీజ్



**చర్ల, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** చర్ల మండలం బోదనెల్లి - చింతగుప్ప అటవీప్రాంతంలో గురువారం భద్రతా దళాలు నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యలను అరెస్ట్ చేసారు. గురువారం చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ సంక్వార్ ఇందుకు సంబంధిం చిన వివరాలను తెలియచేసారు. చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సి ఆర్ పి ఎఫ్ 141 సి సిబ్బంది తో చింతగుప్ప - బోదనెల్లి అటవీప్రాంతలో కూంబింగ్ నిర్వహిస్తుండగా చిం తగుప్ప సమీపంలోని జామాయిల్ తోట వద్ద ఒక డిసిఎం వాహనం తో పాటు రెండు ట్రాక్టర్లను నిలిపిఉంచిన విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. అక్కడ ఉన్న కొంతమంది వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వెంటపడి నలుగురిని పట్టుకుని విచా రించినట్లు వివరించారు. వారిని విచారించగా మావోయిస్టు మిలీషియా సభ్యులుగా పని చేస్తున్నట్లు తెలిపారని ఏ ఎస్ పి వెల్లడించారు. పట్టుబడిన వారిలో చత్తీస్గఢ్ రాష్ట్రం బీజపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధి జరిపల్లి గ్రామానికి చెందిన పొడియం సమ్మయ్య, గట్టుపల్లి రమేష్, సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధి నిమ్మలగూడెం గ్రామానికి చెందిన పూనెం రూపేష్, వెడమ శ్రీనులు ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మిలీ షియా సభ్యుల నుండి భారత్ బెంజ్ డిసిఎం, రెండు ట్రాక్టర్లు, ట్రాలీలు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కార్డెక్ వైరు బండిల్లు, రెండు పడవలను స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. వీటిని మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ లకు అజదచేసేందుకు తరలిస్తున్నట్లు తెలిపారు. కార్డెక్స్ వైర్ బండిల్ల ద్వారా ఐ ఈడి బంబులుగా తయారు చేసి భద్రతా దళాలను హతమార్చేందుకు కుట్రపన్నినట్లు తెలిపారు. పడవలను తాలిపేరు, చింతవాగులను దాటేందుకు తెలంగాణ మావోయి స్టులు వినియోగించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అరెస్ట్ చేసిన మిలీషియా సభ్యులను కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించనున్నట్లు వివరించా రు. మావోయిస్టులకు సహకరించవద్దని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హె చ్చరించారు.

# 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ

- పాడి గేదెల కొనుగోలుకు కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం
- ఇందిరా డెయిరీ గ్రౌండింగ్‌కు వేగంగా కార్యాచరణ

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో):** 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురు వారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీ జతో కలిసి ఇందిరా డెయిరీ పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా డెయిరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ, మార్కెటింగ్ కి రవాణా కి పకడ్బందీ ప్రణాళిక చేయాల న్నారు. ఇదివరకే డెయిరీ లకు పాల సరఫరా చేస్తున్న వారికి, గేదెల పెంపకంలో అవ గాహన ఉన్నవారికి, గేదెల షెడ్డు, పశుగ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇ వ్వడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 8 నుండి 10 పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కేంద్ర ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ తర్వాత చిల్లింగ్ యూనిట్ కు తరలింపుకు కార్యాచరణ చేయాలన్నారు. 4 నుండి 5 వేల లీటర్ల పాల చిల్లింగ్ సామర్థ్యం గల చిల్లింగ్ యూనిట్‌కి భవన గుర్తింపు చేసినట్లు, అట్టి భవనంలో చిల్లింగ్ యూనిట్ కై రెన్నోవేషన్ పనులు చేయాలన్నారు. వాహనాలు వచ్చి వెళ్ళేట్లు రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. ఇందిరా డెయిరీ లో సభ్య త్వం కలిగిన 40 వేల మంది సభ్యులకు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారిగా విభజన చేసి, ఆయా వర్గాల కార్పొరేషన్ల ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పాడి గేదెల యూనిట్ల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాల చెక్ లిస్ట్ రూపొందించి, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని ఆయన అన్నా రు. లబ్ధిదారులకు ఇదివరకే షెడ్డు, పశుగ్రాసానికి భూమి ఉన్నవారైతే ప్రాధాన్యత ఇ వ్వాలన్నారు. అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేసి, డెయిరీ సక్సెస్ కి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసం వర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, విజయ డెయిరీ ఉప సంచాలకులు మురళీమోహన్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో హైడ్రాలా కలకలం

- సింగరేణి కార్మికనేతకు చెందిన ఐదంతస్తుల అక్రమ భవనం కూల్చివేత
- పోలీసుల అదుపులో యజమాని ,కుటుంబ సభ్యులు







**మంచిర్యాల ,సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ):**మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఇది హైడ్రాను తలపిస్తున్నది . హైడ్రా లాంటి కలకలం తో సంచలనం సృష్టించింది . మండల కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే దారిలోను ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఐదు అంతస్తుల భవనం నిర్మించారిని డికొండ అన్నయ్య అనే బిఆరేస్ పార్టీ ,మాజీ కార్మిక నేతకు చెందిన ఐదు అంతస్తుల భవనాన్ని గురువారం మున్సిపల్ అధికారులు భారీ బందోబస్తు మధ్య ప్రోక్లెన్లతో నేల మట్టం చేశారు. టిఆర్ఎస్ కి చెందిన కొండ అన్నయ్యకు సంబంధించిన భవనాన్ని కూల్చడానికి అధికారుల సిద్ధమయ్యారు. ఈ మేరకు బిల్డింగ్ యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకొని బిల్డింగ్లోని సామాగ్రి ఖాళీ చేయించారు ఉదయం ఆరు గంటల ప్రాంతలో చేపట్టిన ఈ అక్రమ భవనం కూల్చివేత కార్యక్రమం సాయంత్రం నాలుగున్నర వరకు కొనసాగి కూల్చివేశారు. ముదస్తుగా యజమాని దీకొండ అన్నయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. అయన కుటుంభ సబ్యులు భవనం వద్దకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేసారు ,పోలీసులు, ఇతర మున్సిపల్ అధికారులతో నిరసనకు దిగారు . దాంతో వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ ప్రాంతం కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే దారి కావడంతో పోలీసులు రెండు వైపుల దారులను ఎవరు వెళ్ళకుండా మూసివేశారు .ఆ ప్రాంత మంతా ఉద్రిక్తంగా మారింది. ప్రజలు తండోప తండాలుగా వచ్చి పోటోలు, వీడి యోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. జాతీయ రహదారి కూడా పక్కనే ఉండడంతో ప్రజలందరూ ఆగి తెలుసుకుని వెళ్ళారు . ఇక ఈ బిల్డింగ్‌కు సంబంధించి సర్వే నంబర్ 40 అనుమతులు తీసుకుని మరో సర్వే నంబర్ 42 ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసినట్లు గుర్తించి ఆయనకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. వివరాల ప్రకారం డీకొండ అన్నయ్యకు చెందిన ఐదు ఫోర్ ల బిల్లింగ్ పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్ రెవెన్యూ శాఖ అధికారులు కూల్చేశారు. నస్పూర్ మున్సిపాలిటీలో ఢీకొండ అన్నయ్య అక్రమంగా ఐదు అంతస్తుల భవన నిర్మాణానికి సర్వేనెంబర్ 40 లో అనుమతి తీసుకొని సర్వేనెంబర్ 42 లో అక్రమంగా భవన నిర్మాణం చేపట్టారని మున్సిపల్ కమిషనర్ సతీష్ ఈ సందర్భంగా తెలిపారు . 2022 నుంచి నోటీసులు ఇస్తున్నా కూడా ఢీకొన్న అన్నయ్య స్పందించడం లేదు, పట్టించు కోవడం లేదని గత 15 రోజుల కిందట కూడా నోటీసులు జారీ చేశామని ,అయినా ఆయన వైపు నుంచి ఎలాంటి రెస్పాండ్ రాకపోవడంతో పోలీసు అధికారుల సహాయంతో ఈ భవనాన్ని ఈ రోజు కూలగోట్టినట్లు తెలిపారు. ఇక్కడ అక్ర నిర్మాణాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అధికారులు ఏ సందర్భంగా స్పష్టం చేశారు . మున్సిపాలిటీలో ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కు పాదం మోపారు. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు అక్కడ కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడంతో ఎలాంటి అవాంచనీయ సంఘనలు జరగలేదు. కాగా సర్వే నంబర్ 42 తో పాటు ఇంకో 62 మరియు 64 సర్వే నెంబర్లలో కూడా ఉన్న అక్రమ కట్టడాలు జరుగుతున్నట్లు, జరిగినట్లు గుర్తిన్నారు, వాటిని కూడా కూల్చి వేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈ మున్సిపాలిటి పరిధిలోనే మాజీ ఎంపీటీసీ బేర సత్యనారాయణ ప్రభుత్వ భూములలో ప్రహరీ గోడ ,రోడ్డు నిర్మించారని, వాటిని కూడా ఈరోజే కూల గొట్టారు . ఏదేమైనా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను మేరకు తప్పనిసరిగా ప్రభుత్వం అక్రమ కట్టడాల విషయంలో చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమ భవనాల నిర్మిస్తున్నారని వాటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే కొనుగోలు చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. ప్రథమంగా మంచిర్యాల జిల్లా కేంద్రం లో చోటు చేసుకున్న ఈ అక్రమ భావన కట్టడాల వ్యవహారం పై అధికారులు కొరడా ఝులిపించడానికి సిద్ధం అవుతుండటంతో అక్ర మార్కుల గుండెల్లో గుబులు మొదలు అయిందని చెప్పవచ్చు. మంచిర్యాల జల్ కేంద్రం లో చెరువులను, కుంటలను ఆక్రమించి నిర్మించిన భవనాలు అనేక ఉన్నాయి. వాటి సంగతి తెలుస్తారా ,,నానుస్తారా కాలమే చెప్పాలి.

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- సర్వే నిర్వహించి నెల రోజులలో భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి
- సింగరేణి బుధవారం పేట భూసేకరణ సమస్యపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 19(మనం ప్రతినిధి) :** సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, ,రెవెన్యూ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):**ఊరును శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేశారు. సఫాయి మిత్ర సురక్ష కింద కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సుమారు 1300 మంది పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య కార్డులు అందిస్తామన్నారు. ఒక్కో కార్మికుడికి పంచాయతీ, మున్సిపల్ తరపున రూ.440 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జీవన జ్యోత కింద రూ.2 లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పనులకు వచ్చేటప్పుడు ఆరోగ్య కార్డులు వెంట తెచ్చుకోవాలని కార్మికులకు సూచించారు.విధులు ముగించుకున్న తర్వాత తప్పనిసరిగా స్నానం చేసి ఇళ్లకు వెళ్లాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.ఆసుపత్రికి ఆరోగ్య కార్డును వెంట తీసుకెళ్లి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్మికులకు నెలకోసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఐరన్ , విటమిన్ సీ మాత్రలు అందించాలని వైద్యారోగ్య సిబ్బందిని కోరారు.యూనిసెఫ్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూపారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివనిఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పదేళ్ల కిందట ఫ్రాన్స్ దేశంలో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం చూశానన్నారు. ప్రస్తుతం మన దేశంలో ఈ విధానం అమలవుతుండటం సంతోషంగా ఉందన్నారు. మిగతా జిల్లాల కంటే కరీంనగర్ లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.డీఎంహెచ్ఓ సుజాత మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నెలకోసారి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డీఆర్డీవో శ్రీధర్ మాటాడుతూపారిశుద్ధ్య కార్మికులకు జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు ఆవరణలో పలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యాధికారి సౌమ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వీణవంక-సెప్టెంబర్25(మనంన్యూస్):**మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కర్ర హరీన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొండపాక కళావతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ పరిశీలన కోసం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం రోజున మానకొండూరు నియోజకవర్గం లో ని శంకరపట్నం, మానకొండూర్, గన్నేరువరం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఇది వారి బాధ్యతన్నారు. ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 200కు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన సూచించారు. బిజెపి నరేంద్ర మోడీ పాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్ల శాతం, సీట్లే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యకర్తల శ్రమతోనే బిజెపి నేడు ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా ఆవిర్భవించిందన్నారు.ఈ సభ్యత్వ నమోదు ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే రెండు కోట్ల పైచిలుకు నూతన సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. బిజెపి శ్రేణులు అందరూ సభ్యత్వ నమోదును సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచడానికి తగిన కృషి చేయాలన్నారు .ఈ కార్యకమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు దండు కొంరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,శంకర్,శ్రీనివాస్, కిసాన్ మోర్చ్ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లతోపాటు మానకొండూరు, శంకరపట్నం, గన్నేరువరం నాయకులు కార్యకర్తలు, శక్తి కేంద్ర , బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో పోషక అభియాన్

**తిరుమలగిరి, సెప్టెంబర్19 (మనం న్యూస్):** తాటిపాముల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ మాట్లాడుతూ చిరు దాన్యాలు, ఆకుకూరలలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భూషణమ్మ, సుని త, పుష్పలత, ఆశాలు వి.లక్ష్మి, సుని త, శోభ, గర్భిణీలు, బాలింతలు, కిశో ర బాలికలు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలి



- ప్రీ స్కూల్ పాఠ్యాంశ సిలబస్‌ను కట్టుదిట్టంగా అమలు
- అంగన్‌వాడీ కేంద్రాలలో ఫుడ్ కమోడిటీ గ్యాప్ లేకుండా చర్యలు
- అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలి
- ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో షెడ్యూల్ ప్రకారం పోషణ్ మహ్-24 నిర్వహణ
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19(మనం ప్రతినిధి):**జిల్లాలోని పిల్లల ఎదుగుదలను అంగన్వాడి కేంద్రాల ద్వారా పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ , శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లకు ఉదయం 9 నుంచి 12 గంటల మధ్య ప్రీ స్కూల్ కరికులం గురించి, కరదీపిక ప్రియదర్శిని పుస్తకాల ఆవశ్యకత ప్రాముఖ్యత తెలిసేలా సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, దానికి తగిన విధంగా టీచర్లకు శిక్షణ అందించే బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లలకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తానని, వారిని దానికి తగిన విధంగా తీర్చిదిద్దుతూ , పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని కలెక్టర్ వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ కమోడిటీ పరంగా ఎటువంటి గ్యాప్ లేకుండా ఐసిడిఎస్ సర్వీస్ లకు ఆటంకం కలగకుండా చూడాలని, దీనికి సంబంధించి గ్యాప్స్ వస్తే వెంటనే అదనపు కలెక్టర్ కు లేదా తనకు తెలియజేయాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చే గుడ్లు తీసుకునే సమయంలో దాని బరువు ప్రమాణాలు పరిశీలించాలని, ప్రమాణాలు లేని పక్షంలో గుడ్లు తీసుకోవద్దని టీచర్లకు సూచించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లల కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మాల్ న్యూట్రిషన్ సంబంధించి సంక్షేమ శాఖ వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఒకే విధంగా సమాచారం ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి మరమ్మత్తులు, అవసరమైన ప్రతిపాదనలు గురించి ఖచ్చితమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో మరమ్మత్తులు టాయిలెట్స్ నిర్మాణం గురించి ఈఈ పంచాయతీరాజ్ కు లెటర్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పోషణ్ మహ్-24 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని, ప్రతినెల 10కి తక్కువ కాకుండా అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి గ్రోత్ మానిటరింగ్, అక్కడ ఉన్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించాలని జిల్లా కోఆర్డినేటర్ పోషణ అభియాన్ ను కలెక్టర్ ఆదేశించారు. పోషణ మహ్‌లో భాగంగా స్వయం సహాక సంఘాలకు పోషణ అభియాన్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ లు కె.కవిత, అలేఖ్య, పుష్పలత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీలు కీలకం

- సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి




**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమని సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ ఆవరణలో అంగన్వాడీలకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అర్పిత మారం మాట్లాడుతూ సమాజంలో అనేక రకాల సమస్యలు వాటి ఇబ్బందుల నిర్మూలనకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు అన్ని కుటుంబాలతో ఉండే సత్సంబంధాల వలన ప్రజలకు చట్టాల గురించి నేరుగా అవగాహన కల్పించే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డ ఒక తల్లిగా, చెల్లిగా, కూతురుగా పోషిస్తున్న పాత్రలు అదేవిధంగా మగవారు కుటుంబాల కోసం చేస్తున్న త్యాగాలను అవగాహన చేసుకుంటే గొడవలే జరుగవని వివరించారు. ముఖ్యంగా సమాజంలో విడాకుల కేసులు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తమ పౌరులుగా రాణించాలంటే చట్టాలతో పాటు స్వీయ నియంత్రణతో కూడిన ప్రవర్తన ఎంతో అవసరమన్నారు. మహిళల కేసుల విషయాల్లో పలువురు అంగన్వాడీల అనుమానాలను న్యాయమూర్తి నివృత్తి చేశారు. మానవత్వంతో చట్టాలకు లోబడి నడుచుకుంటే కేసుల పేరుతో ఇబ్బందులు పడాల్సిన పని ఉండదని వివరించారు. అదే విధంగా సమాజంలో పాత్రికేయులు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత ప్రభావితంగా చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తాము చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు దాదాపుగా దరిచేరవని, బాధ్యతలు విస్మరించినప్పుడే అనరాధలు జరుగుతాయన్నారు. తప్పు చేసి బాధపడే కంటే ముందస్తు ప్రణాళికతో జీవితంలో సక్రమంగా నడుచుకుంటే సమస్యలుండవని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఇంటింటికి చట్టాల గురించి సమాచారాన్ని చేరవేయాలని కోరారు. అంతకుముందు మంచిర్యాల ఏ జీ పీ సత్య శ్రీలత, న్యాయవాదులు పద్మ, అక్కల శ్రీధర్, లక్షెట్టిపేట ఏ జీ పీ సత్యం, రవీందర్ లు అంగన్వాడీలకు చెక్ బౌన్స్, గృహహింస,వరకట్నం,ఫోక్సో, గంజాయి, భూ హక్కులు, ఆస్తి హక్కులు, పలు ఒప్పందాలకు సంబంధించిన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేరెళ్ల పద్మ, అక్కల శ్రీధర్, ఏ జీ పీ సత్యం, రవీందర్, ఎస్త్న పనస రాజయ్య,జూనియర్ అసిస్టెంట్ నీరజ, సుమారు 50 మంది అంగన్వాడీ లు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన సీపీ

- ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలని మత పెద్దలకు సూచించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలో సీపీ సందర్శించి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లును పెద్దపల్లి డీసీపీ చేతన ఇతర పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించా లని సూచించారు. రెండు రోజుల కిందట శాంతియుత వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో పోలీసులు సక్సెస్ అయ్యారని, అదే స్ఫూర్తి తో మిలాద్-ఉన్ -నబీ ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందు కు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో సంబ ంధిత అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ర్యాలీ తీసే మార్గాలను ముందుగానే తెలుసుకొని, ఆ మార్గాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందో బస్త్ ఏర్పాటు జరిగింది అన్నారు. సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని డాక్టర్లు వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



**కాటారం,సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి, జిల్లా ప్రోగ్రాం అధికారిని శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలో గల ప్రైవేట్ హాస్పిటల్స్ లో తనిఖీ చేశారు.శ్రీ లక్ష్మి హాస్పిటల్, రాజరాజేశ్వరి హాస్పిటల్ రోహిణి హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ ముందు బోర్డులపై క్వాలిఫై డాక్టర్ల పేర్లు ఉంటున్నాయి కానీ పేషెంట్లను మాత్రం ఎలాంటి అర్హత లేని డాక్టర్లు పేషెంట్లను చూస్తున్నారని తనిఖీల్లో గుర్తించారు. కొన్ని హాస్పిటల్స్ లలో గడువు ముగిసిన మందులు ఉంటున్నాయని, అర్హత లేని వారితో టెస్టులు కూడా చేస్తున్నారని గుర్తించారు. సంబంధిత హాస్పిటల్ వారికి నోటీసులు జారీ చేశారు. జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కొమరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ఎం మౌనిక లు పాల్గొన్నారు.


## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

- మండల పంచాయతీ అధికారి వీరస్వామి




**కాటారం,సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** మండలంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో వ్యాపారులు అమ్మ వద్దని , చికెన్ మటన్ సెంటర్ యజమానులు వాడవద్దని ఆదేశాలు జారీ చేసి ప్రతి షాపుకు నిషేధిత బోర్డును ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతోపాటు, అన్ని గ్రామ పంచాయతీల లోని కిరాణం, జనరల్ స్టోర్ యజమానులు, చికెన్,మటన్ షాపు దుకాణదారులు ఇట్టి నిషేధాన్ని పాటించాలని ప్లాస్టిక్ కవర్లు, పాలతిన్ కవర్లు షాపులలో వినియోగిస్తున్నట్లు తెలిస్తే ఆ షాపు యజమానికి రెండు వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, అయినప్పటికీ కూడా వినియోగిస్తే ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసి షాప్ సీజ్ చేయడం జరుగుతుందని ఎంపీఓ తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి ,సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముదేటి సౌమ్య రూ.25 000,అమరమ్మ రూ.51,000, మెగవత్ జగ్గురాం రూ.39000, రొక్కం వెంకట్ రెడ్డి రూ . 30,000, మాదగోని జంగమ్మ రూ.20 ,500,కిలారి సావిత్రి రూ.36,000 , సందీప్ రూ.19000 లకు 7 చెక్స్ ను అందచేశారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్‌లో ఆటలపోటీలు

**మహాదేవపూర్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మహాదేవపూర్ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఆటల పోటీలను నిర్వహించారు. మండలం లోని పలు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలోని ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ సిరంగి రమేష్,నేతృత్వంలో పోటీలు నిర్వహించారు.ఆటల పోటిల్లో రాణించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంపెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాల హెచ్ ఎం సరిత. ఉపాధ్యాయులు జి పూర్ణిమ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రాలో లడ్డూను దక్కించుకున్న భక్తుడు




**రంగారెడ్డి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** సరూర్ నగర్ చౌడిలో రామ్ సేనా యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డూ గడ్డి అన్నారం డివిజన్ వాస్తవ్యులు శ్యామ్ ని వరించింది. రామ్ సేనా యువజన సంఘం ఆధ్వర్యంలో గణేశ్ మండపం వద్ద రూ. 21 లను చెల్లించి, భక్తులు లక్కీ డ్రా టోకెన్ పొందారు. ఇలా సుమారు 1200 మంది భక్తులు లక్కీ డ్రాలో పాల్గొన్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని బుధవారం రాత్రి లక్కీ డ్రా తీశారు. ఈ లక్కీ డ్రాలో శ్యామ్ కి దక్కింది. రామ్ సేనా యువజన సంఘం ప్రతినిధులు లడ్డూ ప్రసాదాన్ని శ్యామ్ కి అందజేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి,సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** అంగన్వాడి కేంద్రాలలోనే బాల్యం బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, టీఎస్ డబ్లుఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. సాక్ష్యం అంగన్వాడి పథకం ద్వారా 50 అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని, అట్టి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నవీకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందని నవీకరణలో భాగంగా మరుగు దొడ్లు నిర్మాణం, త్రాగునీరు సౌకర్యం, పెయింటింగ్ పనులు, పండ్లు కూరగాయల తోటలు పెంపకం లాంటి మౌలిక సదుపాయాలు కల్పన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని టీఎస్ డబ్లుఐడిసి అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీవో లు అవంతి,రాధిక, టీఎస్ డబ్లుఐడిసి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసిన బిఆర్ఎస్ లీడర్ జెక్కిడి రఘువీరారెడ్డి




- మాల మహిళలు, యువకులపై దాడి చేయించిన రఘువీరారెడ్డి
- మాల, మాదిగలు అంటూ దుర్భాషలడుతూ చంపుతానని బెదిరింపులు
- గణనాథుడని నిమర్జనం చెయ్యొద్దు అంటూ దౌర్జన్యం

**రంగారెడ్డి,సెప్టెంబర్19(మనం న్యూస్) :** దళితులపై టిఆర్ఎస్ లీడర్ జక్కడి రఘువీరారెడ్డి దాడి చేయించిన సంఘటన సరూర్ నగర్ డివిజన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. చెరుకు తోట కాలనీకి చెందిన దళితులు ఏర్పాటు చేసుకున్న గణనాథుడను బుధవారం నిమజ్జనం నిమిత్తం కొత్తపేట చౌరస్తా నుండి సరూర్నగర్ వైపు వెళ్తుండగా అరబిందో ఆసుపత్రి దగ్గర టిఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీరారెడ్డి తన అనుచరులు 20 మందితో కలిసి మా ముందు వినాయకుని ఊరేగింపుగా తీసుకెళ్తారా అంటూ అహంకారంతో ఊగిపోతూ మాల మాదిగల అంటూ తీవ్రమైన పద జాలాలతో దుర్భాషలాడుతూ మహిళలు యువకులను చూడకుండా చితకబాదారు. ఇదే విషయంపై తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక అధ్యక్షులు బేర బాల కిషన్ ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్యకు వివరించగా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని ఆరోపించారు. దీంతో సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బీరబాల కిషన్ తన మిత్రులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. దీంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి తమకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి క్షతగాత్రులను పక్కనే ఉన్న సాయి సంజీవని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**మహాదేవపూర్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) :** మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల కార్యదర్శి మంథని రాజేందర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా , మృతుని కుటుంబాన్ని కాటారం మండలం చింతకాని మాజీ ఎంపీటీసీ విజయ రెడ్డి పరామర్శించి ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు. రాజేందర్ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సాయం అందేలా చూసానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై ఇంటింటా ప్రచారం




**మహాదేవపూర్,సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎడపల్లిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. హెచ్ఐవి, ఎయిడ్స్ సోకకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ సూచించారు. గ్రామంలో తిరిగి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహనా కల్పించారు. జ్వర బాధితుల రక్త నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించారు.గ్రామంలో డ్రై డే ను కొనసాగించారు. ఎడపెల్లిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రజలకు మందు గుళికలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజా రమణయ్య, ఏఎన్ఎమ్ లు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు రుద్ర, మల్లీశ్వరి, హేమలతలు పాల్గొన్నారు.

## ఎలికేశ్వరంలో స్వచ్ఛతా సేవా



**మహాదేవపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** మండలంలోని ఎలికేశ్వరంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం నిర్వహించారు, స్వచ్ఛతా సేవా కార్యక్రమం లో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 20నుండి అక్టోబర్ 2వరకు స్వచ్ఛ సేవా కార్యక్రమాలు గ్రామాల వారిగా నిర్వహించాలని ఎంపీడీఓ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్ పి ఓ వీరభద్రయ్య, గ్రామ కార్యదర్శి గాయత్రి. స్వయం శక్తి మహిళా సభ్యులు అంగన్ వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐని డిస్మిస్ చేయాలి



**మహాదేవపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో వినాయక నిమజ్జనంలో అపశృతిని కలిగించి మహిళపై అసభ్యంగా దుర్భసలాడిన ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని డిస్మిస్ చేయా లని బీసీ సంఘం జాతీయ ప్రధా న కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశా రు. పూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో ఏర్పాటుచేసిన గణపతి ని నిమజ్జనం చేసేందుకు తీసుకు వెళుతున్న క్రమంలో మద్యం మత్తులో వచ్చిన ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి వినాయక కమిటీ భక్తులపై విచక్షణ రహితంగా ప్రవర్తించి దుర్భాషలాడి నిమజ్జనా నికి వెళ్తున్న వినాయకుని వాహనం పై నుండి కిందకు దించి అడ్డుగా వచ్చిన వార్డ్ మెం బర్ సుజాతను విచక్షణారహితంగా చేయి పట్టి లాగిన ఎస్ ఐ చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ విషయంపై ఉన్నతాధికారులకు గ్రామస్తులు తెలుపగా ఎస్ ఐ పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలుపటంతో నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు ఇప్పటివరకు చట్టరీత్యా ఏ చర్యలు ఏ చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని ఎస్ ఐ పై చర్యలు తీసుకోకపోతే బీసీ సంఘం నాయకులు, హిందూ సంస్థల ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**మహాదేవపూర్,సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** గ్రామపంచాయితీ సాధారణ ఎన్నికల నిర్వహించుటకు మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులతో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల వారిగా ఓటరు లిస్ట్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటిస్ బోర్డు అంటించడం జరిగిందన్నారు. ఓటరు లిస్ట్‌లో ఏమైనా అభ్యంతరాలు సవరణలు ఉంటే లిఖిత పూర్వకంగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి కి అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిఎల్పిఓ వీరభద్రయ్య, తహసీల్దార్ రాథోడ్ ప్రహల్లాద్, మండల కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ పలు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయం



**టేకుమట్ల, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** తెలంగాణ పారా (దివ్యాంగుల ) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 1న హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన టేకుమట్ల మండలం అంకుశ పూర్ గ్రామానికి చెందిన సాద రఘు, పలిమెల మండలం ముకునూరు గ్రామానికి చెందిన మట్టి సాగర్, ట్రూ బల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికయ్యారు, వీరు ఈనెల 21 నుంచి 23 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వారిని మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు దొంతల శ్రీనివాస్ మాట్లాడుతూ వీరిద్దరూ జాతీయస్థాయిలో జాతీయ స్థాయి క్రీడలలో ఆడటానికి ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతూ రానున్న రోజులలో యువతకు క్రీడలలో ముందుకు సాగడానికి మార్గదర్శకంగా నిలవాలని కోరుకున్నారు. భవిష్యత్తులో పేద క్రీడాకారులకు మాతృశ్రీ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండలం ఎక్స్ జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్ , మాతృశ్రీ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు ఇనగల రవీందర్, కో ఆరినేటర్ దాసారపు వర్ధన్ పాల్గొన్నారు.

## మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఎన్ఎంఎంఎస్ మెటీరియల్‌ను విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి అన్నారు.గురువారం కొమ్మాల గ్రామంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) సూర్యాపేట జిల్లా శాఖా ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్దులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మోదీ జీ అడుగుజాడల్లో నడవాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్




**భువనగిరి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా సేవా మహా యజ్ఞంలో భాగంగా ఎస్,ఎస్,ఆర్ జూనియర్ కళాశాల భువనగిరిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ప్రారంభించి మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అత్యధిక ఆదరణ కలిగిన నాయకుడని, భారత దేశంను విశ్వ గురువుగా నిలపడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న మహా మనిషిని నరేంద్ర మోడీ జీ, విద్యార్థులు యువకులు దేశభక్తులై జాతీయవనాన్ని పెంచుకొని దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ అడుగుజాడలో నడవాలని, దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా తెలంగాణా బీజేపీ రాష్ట్రంలో సేవా పఖ్వాడా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పఖ్వాడా (సేవా పక్షం రోజులు) కొనసాగుతుందని, ఈ రక్తదాన శిబిరంలో 74 మంది యువత రక్తం ఇవ్వడం జరిగింది. ఈ రక్తదానానికి సహకరించినటువంటి కళాశాల యజమాన్యానికి మరియు విద్యార్థులకు యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞ జిల్లా కోకన్వీనర్లు బట్టు క్రాంతి, కుక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఊట్కూరి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బిజెపి నాయకులు రత్నపురం శ్రీశైలం, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , దయ్యాల కుమారస్వామి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, గాదె రాము, మంగు శరత్, దాసరి స్వామి, నందు చారి, కానుకుంట్ల రమేష్, రాళ్ల బండి కృష్ణ చారి కొలిచేలిమ మల్లికార్జున్ కందరిశ్రీధర్, శివప్రసాద్, తాడూరు బాల్ శంకర్, సురేష్ రెడ్డి, ఆత్మకూరు ప్రశాంత్ , బొమ్మ మధు, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్, కాంగ్రెస్‌ది ఒకే పాట

**శ్రీనగర్, సెప్టెంబర్ 19 :** జమ్ము కశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధరణపై పాక్ మంత్రి సమర్ధనను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా గట్టిగా విమర్శించారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో మరోసారి స్పష్టమైంది. కశ్మీర్ విషయంలో ఆ రెండు ఒకేవిధమైన ఏజెండా, ఉద్దేశంతో ఉన్నాయని అమిత్ షా స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా విపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పాకిస్థాన్‌పై భారత దేశం చేసిన ఎయిర్ స్ట్రయిక్స్ సర్జికల్ దాడులకు సంబంధించి రుజువు అడిగి భారత సైన్యాన్ని కించపరిచాడని మండిపడ్డారు. దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. దేశ వ్యతిరేక శక్తులతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేతులు కలుపుతూనే ఉందని అమిత్ షా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ బిజీగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆర్టికల్ 370 చర్చకు వచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ హామీ ఇస్తోంది. ఎన్సీ వాదనలతో పాకిస్థాన్ ఏకీభవించింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్, పాకిస్థాన్ అవలంబిస్తోన్న విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పు పట్టింది. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరితో ఏకీభవిస్తున్నామని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా స్పష్టం చేశారు. కశ్మీర్‌లో కూటమి గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ గురించి నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటన చేసింది. ఆ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పందించలేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి మాత్రం కాంగ్రెస్ పార్టీని కలిపి మాట్లాడారు. ఆ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఉందనే విషయాన్ని మరచిపోయారని గుర్తుచేశారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించబోమని తేల్చి చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణచి వేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

## 'శ్వేత విప్లవం 2.0' ఆవిష్కరణ

### కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** భారత పాడి పరిశ్రమ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాల ఉత్పాదకతను మరింత పెంచేందుకు 'శ్వేత విప్లవం 2.0'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. మహిళా సాధికారత, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా దీనికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేపట్టిన మూడు ముఖ్య కార్యక్రమాల్లో ఇదీ ఒకటి. మహిళా రైతులకు సాధికారత కల్పించడం, స్థానిక పాల ఉత్పత్తిని పెంపొందించడం, డెయిరీ మౌలిక సదుపాయాల బలోపేతం, డెయిరీ ఎగుమతులకు ఊతం అందించడమే దీని ప్రధాన లక్ష్యాలు. 'దేశంలో ఎక్కువ మంది మహిళలు పాడి పరిశ్రమలోనే ఉన్నారు. ఒక్క గుజరాత్‌లోనే రూ. 60 వేల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ఈ శ్వేత విప్లవం 2.0 మహిళా సాధికారత పెంచడంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించడంలో సహాయపడుతుంది' అని అమిత్ షా పేర్కొన్నారు. గత 70 ఏళ్లుగా దేశంలో సంస్కరణలు ఉన్నప్పటికీ.. సహకార రంగంలో మాత్రం సకాలంలో సంస్కరణలు చేపట్టలేదని.. దీని ద్వారా ఉపాధి కల్పన జరుగుతుందని షా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా.. పాల వ్యాపారుల కోసం దేశవ్యాప్తంగా రూపే కిసాన్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చారు. దీంతో పాటు డెయిరీ కోఆపరేటివ్ సొసైటీల్లో మైక్రో ఏటీఎంల ఏర్పాటును అమిత్ షా ప్రారంభించారు. 67,930 ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల కంప్యూటరీకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను విడుదల చేశారు. శ్వేత విప్లవం 2.0 కింద.. రాబోయే ఐదేళ్లలో డెయిరీ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా పాల సేకరణను 50 శాతం పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ నిధులు సమకూరుస్తుంది.

## బిట్టూపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్

**బెంగళూరు, సెప్టెంబర్ 19 :** లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని టెర్రరిస్టు అని సంభోదించిన కేంద్ర మంత్రిపై గురువారం కేసు నమోదైంది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల్లో ఒకరు బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో కేంద్రమంత్రిపై ఫిర్యాదు చేశారు. రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఇటీవలే రాహుల్‌ను 'నెంబర్ వన్ టెర్రరిస్ట్'గా పేర్కొన్నారు. సిక్కు వర్గాలను ఉద్దేశించి అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ, రాహుల్ గాంధీ అసలు భారతీయుడే కాదని అన్నారు. రాహుల్ ఇండియన్ కాదు. ఆయన ఎక్కువ సమయం బయటే గడిపారు. ఆయనకు ఈ దేశంపై ఏమాత్రం ప్రేమ లేదు. అందువల్లే విదేశాలకు వెళ్లినప్పుడల్లా మన దేశాన్ని వక్రీకరించి మాట్లాడుతుంటారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోస్ట్ వాటెండ్ పీపుల్, వేర్పాటువాదులు, బాంబులుతుపాకులుబుల్లెట్ల తయారీ నిపుణులు మాత్రమే అభినందిస్తుంటారు. వాళ్లు కూడా రాహుల్ మాట్లాడినట్టే మాట్లాడతారు. అలాంటి వ్యక్తులు రాహుల్‌కు మద్దతు తెలుపుతున్నారంటే దేశంలో నెంబర్ వన్ టెర్రరిస్టు ఆయనే అవుతారని బిట్టూ సంచలన వ్యాఖ్యలు చేశారు. విమానాలు, రైళ్లు, రోడ్డు పేల్చేసేందుకు కుట్రలు పన్నే ఈ దేశ శత్రువులే రాహుల్ గాంధీకి మద్దతిస్తుంటారని బిట్టూ విమర్శించారు. దేశానికి అతిపెద్ద శత్రువును పట్టుకునేందుకు రివార్డంటూ ఏదైనా ఉంటే ఆ వ్యక్తి రాహుల్ గాంధీయేనని తన అభిప్రాయమని చెప్పారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు బిట్టూ కాంగ్రెస్ పార్టీని విడిచి బీజేపీలో చేరారు. వర్జీనియాలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సిక్కుల గురించి రాహుల్ మాట్లాడుతూ సిక్కులు తలపాగా ధరించడానికి అనుమతిస్తారా లేదా అనే దానిపై భారత్‌లో పోరాటం జరుగుతోంది. సిక్కులు కడాను ధరించి, గురుద్వారాలను సందర్శించడానికి అనుమతిస్తారా? ఇది సిక్కులకు మాత్రమే కాదు. అన్ని మతాలకు సంబంధించింది అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకు పడింది. ఢిల్లీలోని రాహుల్ ఇంటిముందు ఆందోళన సైతం చేపట్టింది.

## హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలి: ఈటల

**జనగామ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** హైడ్రాకు ఎలాంటి చట్టబద్ధత లేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చర్చించి హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామలో గురువారం ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుమ్ములాటలు భయటపడకుండా హైడ్రా పేరుతో డైవర్షన్ చేస్తున్నారని విమర్శలు చేశారు. పేదల భూములు రేవంత్ జాగీర్ కాదని హెచ్చరించారు. చెరువులు, వాగుల రక్షణకు భూసేకరణ చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఎన్నికలు

మొదటి పేజీతరువాయి...

పెట్టాయి. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మూడు కుటుంబాలు జమ్ము కశ్మీర్‌ను దోచుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. జమ్ము కశ్మీర్‌ను దోచుకోవటం తమ జన్మ హక్కు అన్నట్లు ఆ మూడు కుటుంబాలు ప్రవర్తించాయి. మూడు పార్టీలు జమ్ము కశ్మీర్ యువత భవిష్యత్తు నాశనం చేశాయి. ఆ మూడు పార్టీలు కశ్మీర్ యువత చేతికి రాళ్లు ఇచ్చి విధ్వంసాలు సృష్టించేవి.. బీజేపీ మాత్రం పుస్తకాలు, పెన్స్ ఇస్తోందన్నారు. స్కూల్స్‌ను కూడా ఉగ్రవాదులు టార్గెట్ చేశారంటే.. వారు ఎంత ద్వేషంతో ఉన్నారో అర్థం అవుతుంది. ఇప్పుడు జమ్ము కశ్మీర్ యువత చేతిలో రాళ్లు కాదు.. బుక్స్, పెన్నులు కనిపిస్తున్నాయి. ఎయిమ్స్, ఐఐటీ ఏర్పాటు వార్తలు ఇప్పుడు జమ్ములో వినిపిస్తున్నాయి. కశ్మీర్‌లో ఉపాధి అవశాలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మోడీ వివరించారు. కశ్మీర్లో పాకిస్థాన్ అజెండాను ఎట్టిపరిస్థితుల్లో అమలు కానివ్వబోమని తెలిపారు.

### కాంగ్రెస్‌ది నక్సల్ మైండ్‌సెట్: ప్రధాని మోడీ

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన దేవతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నక్సల్ మైండ్‌సెట్‌ను ప్రదర్శిస్తోందని, ఇది ఆ పార్టీ ఇతర మతాలు, దేశాల నుంచి తెచ్చిపెట్టుకున్న ధోరణి అని మోడీ విమర్శించారు. 'కాంగ్రెస్ ఎప్పుడైనా మన విశ్వాసం, సంస్కృతిని ఓట్ల కోసం పణంగా పెడుతుంది. ఆ పార్టీ వారసుడు(రాహుల్ గాంధీ) విదేశాలకు వెళ్లి మన దేవి-దేవతలు దేవుళ్లు కాదని అంటారు. ఇది మన విశ్వాసాన్ని అవమానించడమే. ఇందుకు కాంగ్రెస్ను శిక్షించాలని' మోడీ మండిపడ్డారు. ఇదంతా వాళ్లు ఏదో అనాలని, పొరపాటుగానో అనడంలేదు. ఇది పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర. ఇతర మతాలు, దేశాల నుంచి తెచ్చిపెట్టుకున్న మైండ్‌సెట్. కాంగ్రెస్ నక్సల్ మైండ్‌సెట్‌తో జమ్ములోని డోగ్రా సంస్కృతిని అవమానిస్తోందన్నారు. కాగా, ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ భారత్‌లో దేవత అనే భావానికి అర్థం చెబుతూ.. దేవత అంటే ఆంతరంగిక భావానికి సమానంగా బయట కూడా వ్యక్తీకరించే వ్యక్తి అన్నారు. అంటే ఆ వ్యక్తి పూర్తిగా పారదర్శకంగా ఉండటాన్ని దేవుడుగా భావిస్తారని పేర్కొన్నారు.



### వారసత్వ రాజకీయాలకు ముగింపు

జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని.. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్సీలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే.. తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీ విస్మరిస్తే.. తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు.

### ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తేలేదు..

కాంగ్రెస్, ఎన్సీల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని.. ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని.. వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని.. ఈ విషయాన్ని పార్లమెంటులోనే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# అర్హులకు డిజిటల్ రేషన్ కార్డులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే మంత్రి ఉత్తమ్ నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ ఈ విషయమై పలు సమావేశాల్లో చర్చించింది. అక్టోబరులో దరఖాస్తులను ఆహ్వానించేలా ఆలోచిస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఈ అంశంపై మంత్రులు, అధికారులు చర్చించిన తర్వాత షెడ్యూల్ ఫైనల్ అయింది. అన్ని జిల్లాల్లో అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో చర్చించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల సమావేశమై కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను ఆహ్వానించడంపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సీఎం రేవంత్ తాజా భేటీలో ప్రస్తావించారు. అర్హులైన కుటుంబాలన్నింటికీ డిజిటల్ రేషన్ కార్డులను జారీ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్త రేషను కార్డుల కోసం దరఖాస్తుల్ని అక్టోబరు ఫస్ట్ వీక్‌లో ఆహ్వానించి నెల చివరికల్లా ఫైనల్ చేసి కార్డుల్ని లబ్ధిదారులకు అందించే విధంగా అధికారులతో సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మూడు రోజుల క్రితం జల సౌధ లో సమావేశమై చర్చించారు. దానికి అనుగుణంగానే సీఎం అధ్యక్షతన తాజా రివ్యూ మీటింగ్లో అక్టోబరు 2 నుంచి ఈ ప్రక్రియను మొదలుపెట్టాలనే నిర్ణయం జరిగింది. రేషన్ కార్డులకు ఉండాల్సిన అర్హతలపై అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సహా వివిధ స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ లేఖలు రాసింది. ఎన్సీ సక్సేనా కమిటీ సిఫారసు చేసిన నిబంధనలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్లు మంత్రి ఉత్తమ్ ఇటీవల వెల్లడించారు. గత ప్రభుత్వంలో సుమారు 6.47 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ అయితే 5.98 లక్షల కార్డులు డిలీట్ అయినట్టు మంత్రి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, వీటి ద్వారా 2.80 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు.

గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా మంది ఎదురుచూసినా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు స్వీకరించకపోవడంతో ఇప్పుడు వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2 నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నది. అప్పటికల్లా అర్హతకు సంబంధించిన విధివిధానాలను ప్రకటించనున్నది. గతంలో కేబినెట్ సబ్ కమిటీ జిల్లాలో పర్యటించి అర్హతలపై అభిప్రాయాలను స్వీకరించింది. ఆ విషయాలనే మూడు రోజుల క్రితం జరిగిన సమావేశంలోనూ చర్చించారు. పల్లెల్లో (రూ.1.5 లక్షలు), పట్టణాల్లో (రూ.2.00) కుటుంబ వార్షికాదాయ పరిమితితో పాటు మెట్ట (ఏడున్నర ఎకరాలు), తరి (మూడున్నర ఎకరాలు) విస్తీర్ణం ఉండేలా నిబంధనలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ఇటీవల సూచనప్రాయంగా తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్, జనవరి నెలల్లో పది రోజుల పాటు నిర్వహించిన ప్రజాపాలన ప్రోగ్రామ్‌లో అభయహస్తం పేరుతో కొత్త రేషను కార్డుల కోసం దాదాపు 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిని కంప్యూటరైజ్ చేసిన ప్రభుత్వం మరోమారు అప్లికేషన్లను ఆహ్వానిస్తున్నది.

సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చే విధానంపై చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీతా సత్యనారాయణ, మాణిక్రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లు దాటిన వాహనాలు తుక్కు కిందకే

### ముసాయిదా సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

### కేంద్ర మార్గదర్శకాల మేరకు నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగిరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని రవాణా శాఖ అంటోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు.



వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు. ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖిం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ఫైరిరజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు. 15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తు తుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటు న్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అని రోడ్ సేఫ్టీ నిపుణులు అంటున్నారు.

## రేపు ఢిల్లీ సీఎంగా అతిషి ప్రమాణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కాబోయే ముఖ్యమంత్రి అతిషితో కలిసి తన నలుగురు ఢిల్లీ మంత్రులను నిలుపుకోనున్నది, వీరు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అతిషి నేతృత్వంలోని మంత్రి మండలిలో గోపాల్ రాయ్, కైలాష్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కొనసాగనున్నారు. ఢిల్లీ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖేశ్ అహ్లావత్ కొత్త ముఖం అని ఆప్ ప్రకటించింది. ముఖ్యమంత్రిగా నియమితులైన అతిషి, ఆమె క్యాబినెట్ రేపు ప్రమాణస్వీకారం చేస్తారని పార్టీ తెలిపింది. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా పదవీ విరమణ చేసిన తర్వాత, అతిషి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు.

అరవింద్ కేజ్రీవాల్ జైలు శిక్ష సమయంలో ఆర్థిక, విద్య, రెవెన్యూ వంటి 14 పోర్ట్ ఫోలియోలను నిర్వహిస్తున్న అతిషి కీలక పాత్ర పోషించారు.


## అరెస్టులు కాదు అప్పులు మాఫీ చేయండి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం వలన రైతాంగం ప్రజాభవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముట్టడికి వచ్చిన రైతులను ప్రభుత్వం అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి మాజీ ఎంపీపీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గురువారం మాట్లాడుతూ అరెస్ట్ చేయడం కాదు ముందుగా అప్పులు మాఫీ చేయడం కాదు ముందుగా అప్పులు మాఫీ చేయండని రెండు లక్షల రుణమాఫీ చేయడానికి 31లక్షల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం 18లక్షల కోట్లతోనే చేతులు దులుపుకున్నారని దానికి నిరసనగా రైతాంగం ప్రజాభవన్ ముట్టడికి పిలుపిచ్చిందని అందుకే రైతాంగంలో వచ్చిన ఆగ్రహాన్ని గుర్తించైనా ప్రభుత్వం రెండు లక్షలపై బడిన అప్పు కలిగిన రైతులకు రైతు యొక్క అప్పు ఎంత ఉన్నదనే దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం చేస్తానన్న రెండు లక్షల రూపాయాలను వారి ఖాతాలల్లో జమ చేయాలని లేనియెడల రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారుల బారిన పడాల్సి వస్తుందని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలు వెంటనే జమచేయాలని అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధిం చిన పథకాలన్నింటిని కాలయాపన చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో అండర్ పాస్‌తో అంధకారం

**తిరుమలగిరి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తిరుమలగిరిలో తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవేపైన ఏర్పాటు చేసే అండర్ పాస్‌తో ఎంత మంది జీవితాలు అంధకారం అవుతాయని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. వలిగొండ-తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్‌పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. సూర్యాపేట-జనగాం, వలిగొండ-తొర్రూర్ రోడ్డుకు ఇరు ప్రక్కల ఎంతో మంది చిరు వ్యాపారులు చిన్న చిన్న షాపులు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. అండర్ పాస్‌తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని సుమారు 300 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. ఈవిషయం ఇంతకముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో అధికారులకు విన్నవించి నిరసనలు కూడా తెలియజేశామని అయిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రజాభిప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వ పనులు చేయాలి కానీ ప్రజా వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. వలిగొండ-తొర్రూర్ హైవ్ రోడ్డుకు తిరుమలగిరిలో బైపాస్ తీసుకొని వెళ్లడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్‌ల ఏకుండా బైపాస్ రోడ్డును తీసుకొని వెళ్లాలని కోరారు. లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని చెప్పారు.

## ఆర్సీబీలోకి అర్జున్ టెండూల్కర్!



గత 17 ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వచ్చే ఏడాది అయినా ఆ ముచ్చట తీర్చుకోవాలనే లక్ష్యంతో ఉంది. ఐపీఎల్ 2024 సీజన్‌లో అసాధారణ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ చేరిన ఆర్సీబీ.. ఫైనల్ మాత్రం చేరలేకపోయింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనున్న నేపథ్యంలో పటిష్టమైన జట్టును తయారు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్లో మెగా వేలం జరగనుండగా.. బీసీసీఐ ఇంకా రిటెన్షన్ పాలసీని ప్రకటించలేదు. మరోవైపు ఫ్రాంచైజీలు మాత్రం తమ వ్యూహాలను సిద్ధం చేసుకుం టున్నాయి. మెగా వేలంలో ఆర్సీబీ.. భారత్‌కు చెందిన పేస్ ఆల్‌రౌండర్‌లను కొనుగోలు చేయాలనుకుంటుంది. ఇందు కోసం కొంతమంది ఆటగాళ్లను టార్గెట్ చేసింది. ఈ జాబితాలో ఆంధ్ర క్రికెటర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సెన్సేషన్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఉన్నట్లు తెలుస్తోంది. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగల పేస్ ఆల్‌రౌండర్ కోసం చాలా ఏళ్లుగా ఆర్సీబీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఇద్దరిని వేలంలో కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పేస్ ఆల్రౌండర్ అయిన నితీష్ కుమార్ రెడ్డిని తీసుకుంటే టీమ్ కాంబినేషన్లో సమతూకం వస్తుందని భావిస్తోంది. ఐపీఎల్ 2024 సీజన్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున నితీష్ కుమార్ రెడ్డి సంచలన ప్రదర్శన చేశాడు. ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు కూడా అందుకున్నాడు. భవిష్యత్తులో అతను టీమిండియా స్టార్గా ఎదిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే నితీష్ కుమార్ రెడ్డికి ఆర్సీబీ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. అయితే నితీష్ కుమార్ రెడ్డిని సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలోనే అతనికి బ్యాకప్‌గా సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్‌ను ఆర్సీబీ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఇన్విటేషనల్ క్రికెట్ టోర్నమెంట్లో సచిన్ టెండూల్కర్ బంతితో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఈ టోర్నీలో గోవాకు ప్రాతినిథ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్.. ఆతిథ్య కర్ణాటకతో జరిగిన మ్యాచ్లో 9 వికెట్ల ఘనతను అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన అర్జున్ టెండూల్కర్.. రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లతో కర్ణాటక పతనాన్ని శాసించాడు. అర్జున్ టెండూల్కర్ సంచలన బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో గోవా ఇన్నింగ్స్ 189 పరుగుల తేడాతో కర్ణాటకను చిత్తు చేసింది. ఈ ప్రదర్శన అర్జున్ టెండూల్కర్ సత్తాను తెలియజేసింది. అర్జున్ టెండూల్కర్‌కు సరైన అవకాశాలు ఇచ్చిన సాన బెడితే మంచి ఆల్రౌండర్ అవుతాడని ఆ జట్టు భావిస్తోంది.

# అశ్విన్ ఫైటింగ్ సెంచరీ.. తొలి రోజు భారత్‌దే..!



రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతోంది. గురువారం చెన్నై వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. 144/6 పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత్ను రవిచంద్రన్ అశ్విన్(112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102 బ్యాటింగ్) ఫైటింగ్ సెంచరీతో గట్టెక్కించాడు. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌తో 86 బ్యాటింగ్)తో కలిసి ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని అందించాడు. టాప్-6 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 9 ఫోర్లతో 56), రిషభ్ పంత్(52 బంతుల్లో 6 ఫోర్లతో 39) మినహా అంతా విఫలమయ్యారు. రోహిత్ శర్మ(6), శుభ్మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6), కేఎల్ రాహుల్(16) తీవ్రంగా నిరాశపరిచారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహముద్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. నహిద్ రాణా, మెహిదీ హసన్ మిరాజ్ తలో వికెట్ తీసారు. తొలి రోజు ఆటలో తొలి సెషన్లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన బంగ్లాదేశ్.. రెండో సెషన్ ఆరంభంలో కాస్త పై చేయిసాధించింది. కానీ అశ్విన్ ఎంట్రీతో భారత్‌దే పైచేయి అయ్యింది.

### రోహిత్, కోహ్లి విఫలం

ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహముద్ నిప్పులు చెరగడంతో తొలి 10 ఓవర్లలోనే రోహిత్ శర్మ(6), శుభ్మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6)ల వికెట్లు కోల్పోయింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ ఆదుకున్నారు. ఆచితూచి బ్యాటింగ్ చేసిన ఈ జోడీ తొలి సెషన్ను 88/3తో ముగించింది. లంచ్ బ్రేక్ అనంతరం రిషభ్ పంత్(39) ఔటవ్వగా.. యశస్వి జైస్వాల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి పోరాడుతున్న అతన్ని నహిద్ రాణా క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే కేఎల్ రాహుల్ (16)ను హసన్ మీరాజ్ ఔట్ చేయడంతో 114 పరుగులకే భారత్ 6 వికెట్లు కోల్పోయింది. దాంతో టీమిండియా ఆలౌట్ అవుతుందని అంతా అనుకున్నారు.

### ఆదుకున్న అశ్విన్..

కానీ ఈ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన లోకల్ భాయ్ అశ్విన్ అటాకింగ్ బ్యాట్తో బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మరోవైపు జడేజా కూడా బ్యాట్‌కు పని చెప్పడంతో బంగ్లా బౌలర్లు ఒత్తిడికి గురయ్యారు. క్విక్ సింగిల్స్‌తో పాటు వీలు చిక్కిన బంతిని ఈ జోడీ బౌండరీకి తరలించింది. దాంతో భారత్ 228/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్లో భారత బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడారు. అశ్విన్ 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జడేజా 73 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఇదే సమన్వయంతో బ్యాటింగ్ చేసిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. అశ్విన్ సెంచరీ పూర్తి చేసుకున్న కాసేపటికే అంపైర్లు తొలి రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. తొలి రోజు ఆటలో బంగ్లాదేశ్ నిర్ణీత సమయానికి 10 ఓవర్లు తక్కువగా వేసింది. ఆ జట్టుపై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# స్టోక్స్‌కు స్కానింగ్.. పాక్ పర్యటనకు అనుమానమే..!



ఇంగ్లండ్ టెస్టు జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆటకు దూరమై నెల కావొస్తోంది. పాకిస్థాన్తో టెస్టు సిరీస్కు అతడు అందుబాటులో ఉండాలని ఇంగ్లండ్ భావిస్తోంది. అయితే.. పాక్ పర్యటనలో స్టోక్స్ ఆడుతాడా? లేదా? అనేది స్కానింగ్ పరీక్షల తర్వాత తేలనుంది. ది హండ్రెడ్ లీగ్‌లో ఎడమ తొడ కండరాల గాయంతో బాధ పడిన స్టోక్స్ దాదాపు కోలుకున్నాడు. అందుకని కెప్టెన్కు ఇంగ్లండ్ బోర్డు వైద్య బృందం స్కానింగ్ పరీక్షలు నిర్వహించనుంది. తద్వారా గాయం పూర్తిగా తగ్గిందా? మరికొన్ని రోజులు స్టోక్స్కు విశ్రాంతి అవసరమా? వంటి అంశాలను ఇంగ్లండ్ బోర్డు నిర్ధారించుకోనుంది. స్కానింగ్ రిపోర్ట్ వచ్చాకే పాకిస్థాన్ పర్యటనలో స్టోక్స్ ఆడే విషయమై ఈసీబీ ఓ ప్రకటన చేయనుందని సమాచారం. ఇంగ్లండ్ టెస్టు సారథిగా విజయవంతమైన స్టోక్స్ కాలి కండరాల (హామ్‌స్ట్రింగ్) గాయం కారణంగా శ్రీలంక సిరీస్కు దూరమయ్యాడు. అతడి గైర్హాజరీలో ఓలీ పోప్ జట్టును నడిపించాడు. ఈ విరామంలో స్టోక్స్ ఆరోగ్యం మెరుగు పడింది. దాంతో, పాకిస్థాన్ పర్యటనకు సెలెక్టర్లు మళ్లీ అతడినే కెప్టెన్గా ఎంపిక చేశారు.

### ఫిట్నెస్ సాధించకుంటే

అక్టోబర్‌లో 17 మందితో కూడిన ఇంగ్లండ్ బృందం పాక్కు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబర్ 7న తొలి మ్యాచ్తో మూడు టెస్టుల సిరీస్ ఆరంభం కానుంది. ఒకవేళ ఆలోపు స్టోక్స్ ఫిట్నెస్ సాధించకుంటే పోప్ తాత్కాలిక సారథిగా వ్యవహరించే అవకాశముంది. ఈ ఏడాది ఆరంభంలో పాక్ పర్యటనలో ఇంగ్లండ్ వరుసగా రెండు విజయాలతో చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే.

## సంజూ శాంసన్ విధ్వంసం..!



ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ 2024లో టీమిండియా స్టార్ బ్యాటర్ సంజూ శాసన్(83 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 89 బ్యాటింగ్) వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. దులీ ట్రోఫీ చివరి రౌండ్ మ్యాచ్లు గురువారం ప్రారంభమవ్వగా.. ఇండియా-బీతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా-డీ తరఫున సంజూ శాంసన్ బరిలోకి దిగాడు. అనంతపురం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇండియా డీ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 77 ఓవర్లలో 5 వికెట్లకు 306 పరుగులు చేసింది. సంజూ శాంసన్‌తో పాటు దేవదత్ పడిక్కల్(50), శ్రీకర్ భరత్(52), రికీ భుయ్(56) హాఫ్ సెంచరీలతో రాణించారు. క్రీజులో సంజూ శాంసన్తో పాటు సరాన్ష్ జైన్(26 బ్యాటింగ్) ఉన్నాడు. ఇండియా బీ బౌలర్లలో రాహుల్ చాహర్(3/60) మూడు వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్, నవ్‌దీప్ సైనీ తలో వికెట్ పడగొట్టారు. మరో 11 పరుగులు చేస్తే సంజూ శాంసన్ శతకం సాధిస్తాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన సంజూ శాంసన్.. ఇండియా డీకి భారీ స్కోర్ అందించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ డకౌట్గా వెనుదిరిగినా.. సంజూ చెలరేగాడు. ఈ ఇన్నింగ్స్‌లో సంజూ శాంసన్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంగ్లాదేశ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. శ్రీలంక పర్యటనలో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్.. దులీప్ ట్రోఫీతో తన ఫామ్ను నిరూపించుకున్నాడు.

### భారత్-ఏ 224/7

ఇండియా సీతో జరుగుతున్న మరో మ్యాచ్లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్-ఏ 77 ఓవర్లలో 7 వికెట్లకు 224 పరుగులు చేసింది. శశ్వాత్ రావత్(122 బ్యాటింగ్) అజేయ శతకంతో రాణించగా.. ఆవేశ్ ఖాన్(16 బ్యాటింగ్) అతనికి అండగా నిలిచాడు. ఇండియా సీ బౌలర్లలో అన్షూల్ కంబోజ్ మూడు వికెట్లు తీయగా.. విజయ్కుమార్ వైశాఖ్ రెండు, గౌరవ్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టాడు. గత మ్యాచ్‌లో సెంచరీతో రాణించిన ఇండియా-ఏ బ్యాటర్ తిలక్ వర్మ(5).. ఈ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు.


# అభిమానులు అస్సలు పట్టించుకోరు



'బిచ్చగాడు' తో తెలుగువారికి చేరువైన కోలీవుడ్ నటుడు విజయ్ ఆంటోనీ. ఆయన హీరోగా ధన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హిట్లర్'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఫ్యాన్ వార్స్ గురించి మాట్లాడారు. సినిమా కలెక్షన్స్‌ని ఉద్దేశించి ఫ్యాన్స్ మధ్య తరచూ వివాదం జరుగుతుంది? దానిపై మీ అభిప్రాయం ఏమిటి? అని విలేకరి అడగ్గా.. అలాంటిది ఏమీ లేదని ఆయన బదులిచ్చారు. వసూళ్లను వారు పట్టించుకోరని అన్నారు. ''కలెక్షన్స్‌ని దృష్టిలో ఉంచుకుని అభిమానులు ఎవరూ బాధపడరు. ఫ్యాన్స్‌కు అలాంటివి తెలియదు. డబ్బు ఖర్చు పెట్టి తమకిష్టమైన హీరో సినిమా చూడటం.. ఆ క్షణాలను ఆస్వాదించడం మాత్రమే వారికి తెలుసు. అదీ కాకపోతే.. కొన్ని సందర్భాల్లో ఒక హీరో అభిమాని మరో నటుడిని తిడుతుంటాడు. ఒక సినిమా విడుదలైతే ప్రతి రోజూ ఎన్ని కోట్లు వసూలు చేసిందనే విషయాన్ని వారు పెద్దగా పట్టించుకోరు. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చినప్పుడు మాత్రమే వారు ఆ విషయం గురించి ఆలోచిస్తారు. ఎందుకంటే, వారికంటూ ఒక జీవితం ఉంది. దాని గురించే ఎక్కువగా ఆలోచిస్తుంటారు'' అని విజయ్ ఆంటోనీ తెలిపారు. అనంతరం తన కష్టసుఖాల గురించి మాట్లాడుతూ.. అవన్నీ జీవితంలో భాగమేనని అన్నారు. ప్రతిదానిని ఆస్వాదించాలని తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'హిట్లర్' సిద్ధమైం ది.సెందూర్ ఫిలిమ్ ఇంటర్నేషనల్ నిర్మిస్తోంది. రియా సుమన్ కథానాయికగా కనిపించనున్నారు. చరణ్రాజ్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తైనప్పటికీ.. టెక్నికల్ వర్క్ వల్ల విడుదల ఆలస్యమైం దని దర్శకుడు ధన చెప్పారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్నారు.

## నాకు ఇష్టమైన పాత్ర అదే..

టాలీవుడ్‌లో బిజీగా ఉన్న యంగ్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది శ్రీలీల. చివరగా మహేశ్ బాబు నటించిన గుంటూరు కారంలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టింది. ప్రొఫెషనల్‌గా తీరిక లేకుండా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో తన ఫాలోవర్లతో చిట్ చాట్ చేసేందుకు టైం కేటాయిస్తుంటుంది శ్రీలీల. ఈ భామ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో క్వశ్చన్-ఆన్సర్స్ సెషన్‌లో పాల్గొన్నది. ఈ సెషన్‌లో ఓ అభిమాని ఈ భామను ఆసక్తికర ప్రశ్న వేశాడు. కెరీర్‌లో ఇప్పటివరకు మీరు పోషించిన పాత్రల్లో మీకు ఎక్కువ ఇష్టమైన పాత్ర ఏది.. అని అడిగాడు. దీనికి శ్రీలీల స్పందిస్తూ సినిమా పేరు చెప్పకుండా.. ముఖంపై గాయమైన ఓ సినిమాలోని స్టిల్‌ను షేర్ చేస్తూ.. ఊహించండి అని సమాధానమిచ్చింది. ఇంకేంటి మరి ఫొటో రూపంలో హింట్ ఇచ్చేయడంతో.. ఈ స్టిల్ భగవంత్ కేసరి సినిమాలోనిదంటూ అప్పుడే క్లారిటీకి వచ్చేశారు మూవీ లవర్స్. భగవంత్ కేసరిలో శ్రీలీల పోషించిన విజ్జి పాత్ర విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇటీవలే సైమా అవార్డ్స్ 2024లో ఉత్తమ తెలుగు చిత్రంగా పురస్కారం కూడా అందుకుంది భగవంత్ కేసరి. శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ఆర్‌టీ75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




# అట్లీతో సినిమా కచ్చితంగా చేస్తా



ప్రస్తుతం 'దేవర' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు హీరో ఎన్టీఆర్. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఆయన చెబుతున్న ఆసక్తికర విషయాలు అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి. ఇప్పటికే 'దేవర' తర్వాత ప్రశాంత్ నీల్తో ఓ సినిమా చేస్తున్నారు యంగ్ టైగర్. దీని తర్వాత కోలీవుడ్ స్టార్ దర్శకులతో కూడా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా ఓ కోలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను అట్లీతో చర్చలు జరిపినట్లు ఎన్టీఆర్ చెప్పారు. దీంతో త్వరలోనే వీరిద్దరి కాంబినేషన్లో సినిమా రావడం ఖాయంగా కనిపిస్తుంది. 'అట్లీ గొప్ప ప్రతిభావంతుడు. ఆయన నాకు ఓ ఆసక్తికర రొమాంటిక్ కామెడీ స్టోరీ లైన్ చెప్పారు. దీని గురించి మేమిద్దరం చర్చించుకున్నాం. అయితే నేను, అట్లీ ఇద్దరం వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండడం వల్ల అది పట్టాలెక్కలేదు. భవిష్యత్తులో అట్లీతో కచ్చితంగా సినిమా చేస్తాను. ఆయన 'రాజారాణి' సినిమాను తెరకెక్కించిన విధానం నాకెంతో నచ్చింది' అని చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో తారక్ కోలీవుడ్‌లోని మరికొందరు స్టార్ దర్శకుల గురించి మాట్లాడారు. లోకేశ్ కనగరాజ్ పనితనం తనకు ఇష్టమని ఎన్టీఆర్ చెప్పారు. ఆయన తీసిన 'విక్రమ్' సినిమా తమిళ ఇండస్ట్రీకి గొప్ప పేరు తెచ్చిందన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన 'జైలర్'పై ఎన్టీఆర్ ప్రశంసలు కురిపించారు. రజనీకాంత్‌ను ఇప్పటివరకు అలాంటి పాత్రలో చూడలేదన్నారు. ఇటీవల వచ్చిన 'రాయన్'లో ధనుష్ నటన తనకెంతో నచ్చిందని ఎన్టీఆర్ అన్నారు.ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## 37 ఏళ్ల పెద్ద హీరోతో తొలి సినిమా..



సల్మాన్‌ఖాన్ హీరోగా వచ్చిన యాక్షన్ కామెడీ చిత్రం 'దబాంగ్ 3'తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు నటి సయీ మంజ్రేకర్. ఈ సినిమా తర్వాత బాలీవుడ్, టాలీవుడ్‌లలో అవకాశాలు అందుకున్నారు. తొలి సినిమానే తనకంటే 37 ఏళ్ల పెద్ద నటుడి సరసన నటించడంపై తాజాగా ఆమె స్పందించారు. 'నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో సల్మాన్ సరసన అవకాశం వచ్చింది. వెంటనే అంగీకరించాను. అప్పట్లో నాకు పీఆర్ టీమ్ లేదు. అందుకే ఏమీ తెలియదు. నన్ను వెండితెరపై చూసుకోవాలనే లక్ష్యం ఉండేది. బిగ్ స్టార్ సరసన అవకాశం రావడంతో ఎంతో సంతోషించాను. కానీ ఆ సినిమా విడుదలయ్యాక నాపై విమర్శలు వచ్చాయి. 37ఏళ్ల పెద్ద నటుడితో సినిమాలో నటించినందుకు ట్రోల్ చేశారు. అవి నాపై ప్రభావం చూపకూడదని ఆరు నెలలు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నాను. అయినా.. నేను చాలా స్ట్రాంగ్ పర్సన్ని. ఇలాంటివి నన్ను ప్రభావితం చేయవు. ఎవరైనా పొగిడితే సంతోషిస్తాను. విమర్శిస్తే.. వాటిని రాసుకొని సరిచేసుకునే ప్రయత్నం చేస్తాను' అని చెప్పారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**